ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

సంపుటము-44 మన్మథనామసంవత్సరము - శ్రావణ భాద్రపదములు -

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక
(Journal of the Telugu Academy)
చందా సంవత్సరమునకు మూఁడు రూపాయలు.

సంపుటము ౪౪ } మన్మథ సంవత్సరము శ్రావణభాద్రపద మాసములు } సంచిక

సంస్కృతభాష

మన దేశమున సంస్కృతభాష పొందిన యౌన్నత్య మంద
తెలిసినదే. రామాయణభారతాదుల దిలకించినవారికి వ్యవహారసిద్ధ
కూడఁ దెలియఁగలదు. ఆనాఁడు దానిప్రభావము కేవలము మన
మునసే గాక మన చుట్టుపక్కల దేశములలోఁగూడ వ్యాపించె
మన దేశమున నుత్పన్నములైన సంస్కృత గ్రంథములెన్నో మ
సియాయందుఁ గానవచ్చుచున్నవి. పడమరఁ బారశీకమునను, దూర
బర్మాదేశమునను,దక్షిణసయామున(ద్వారవతి)కంబోడియాలో(కంబ
అస్సాంలో నున్న సంస్కృత శాసనములఁబట్టి,యాయా భాషలయం
సంస్కృత పదజాలమునుబట్టి సంస్కృతప్రభావము తెలియనగును.ఇం
నేషియాలో నిప్పటికిని రామాయణభారతాదుల పరిచార మగ్గలము
నున్నది. ఈవిధముగా సంస్కృత మానాఁడు అడిగినవారి కెల్ల విజ్ఞానభ
పెట్టి తరింపఁజేసినది.

కాలగతి కుటిలముగదా! మహమ్మదీయుల రాకతో సంస్కృ
భాషకుఁ బతన మారంభమయ్యెను. పాశ్చాత్యులు మన దేశము
బాదుకొని యాంగ్లమునకుఁ బ్రాధాన్య మొసంగుటతో సంస్కృతభ
పతన మతిశయించి వారు మన దేశమును విడనాడునప్పటికిఁ బూ
యయ్యెను. పూర్వము సంస్కృత విద్యాంసుఁడు చిన్నపాఠశాలన
వాఁడు. ధనవ్యయములేకయే నాఁడు విద్యాలాభము కల్గుచుండె
గురుశుశ్రూష యొనర్చి యెందఱో విద్యానిధులై జ్ఞానదీపముల
దిశల భాసిల్లఁజేసిరి. దేశములో నాఁడు సంస్కృతభాషకు, తద్విదుల
గౌరవ మపారము. జీవనమునకై తడవుకొనక నాఁటి జనులు ఆ గౌ

మును గాంక్షించియే సంస్కృతము నభ్యసించిరి. నేఁ డా గౌరవమంతయు నాంగ్లభాషకు దక్కినది. అది రాజభాష. చదువుకొన్న వారి కింతభుక్తి కల్గుచున్నది. వ్రిస్తృత మది రాజభాష కాకున్నను రాచరికము చేయుచున్న వారిభాష యదియే. చిన్ననాఁటినుండియు నింకొక భాషవంకఁజూడక దానిని గష్టపడి చదువుకొన్నవారు చూచిచూచి దానినెట్లు వదలుకొనఁగలరు? కావున వారింకను నాంగ్లమును బట్టుకొని యూఁగులాడుట న్యాయమే.

స్వరాజ్యము వచ్చినది మొదలు భారతీయులకు దేశభాషలపై దృష్టిమఱలినది. రాజకీయవేత్తల యనుగ్రహము, దేశభాషల నన్నిటిలో హిందీకిఁ బట్టముకట్టినది. కొన్ని దేశభాషలకంటె, నేఁటికిని వెనుకఁబడి,విజ్ఞానాసంపన్నమైన "హిందీ''ని యావద్దేశభాషగాఁ జేయుటకంటె దేశభాష లన్నిటికిఁ దల్లియై, దేశదేశముల గౌరవముపొందిన సంస్కృత భాషను దేశభాషగాఁ జేయుట లెస్స యని తలంచుట న్యాయము. సంస్కృతభాషాభ్యాసమువలన దేశభాష లన్నిటికి నూత్నవికాసము గల్గుట యొక విశేషము గాదు. ఇందు మన నాగరికత నెఱుంగుట కవకాశము గలదు, మనచరిత్ర తెలిసికొనుటకు నాధారములు గలవు. విజ్ఞానము నార్జించుటకు వీలుగలదు. విశుద్ధప్రవర్తనమునకు వెఱవుగలదు. ఇది యది యన నేల? తుదకు జన్మతరించుటకుఁగూడ నిందు మార్గములు గలవు. నూతనభాషావిష్కరణమునకు విధేయమైనవచ్చో విలాసము సంస్కృతమునఁగాక మఱి యేభాషయందుఁ గలదు?

ఈస్థితిగతులఁ బరికించి సంస్కృతభాషావ్యాప్తికై తదభిమానులు, పరిపరివిధములఁ బ్రయత్నించుచున్నారు. శ్రీ కే. మున్షీగారు సంస్కృత భాషావ్యాప్తికై 'సంస్కృత విశ్వపరిషత్తు' ను బొంబాయి నగరమున నెలకొల్పిరి. ఈసంవత్సర మాపరిషత్తు చతుర్థవార్షికోత్సవము తిరుపతినగరమున నవంబరు నెలలో జరుగఁగలదు. సంస్కృతభాషాభిమాను లెల్లరు నందుఁ బాల్గొని దానిని జయప్రదము గావింపవలె ననియు సంస్కృతమును భారతదేశభాషగా సాధింపవలె ననియు నాశించుచున్నాము.

శ్రీ పురాణం పిచ్చయ్యగారి

విజయాశ్వ చరిత్రము

శ్రీయస్వీ. జోగారావు, ఎమ్.ఏ.

కీ. శే. శ్రీ పురాణం పిచ్చయ్యగా రొక నెల్లూరు మండలా
మహాకవి. క్రీ. శ. 1871—1951 సం॥ల నడుమ నుండిన వారు.
పుదూరు ద్రావిడ శాఖ, శ్రీవత్సగోత్రము, ఆపస్తంబసూత్రము. వీరి
దండ్రులు సావిత్రీ లక్ష్మీనృసింహులు. తాతముత్తాతలు కేశవకృష్ణార్యు
ఆ కృష్ణార్యుఁడే రాజాస్థానపౌరాణికుఁడై నేఁటి పురాణంవారి
కర్తగా నెగడినవాఁడు. శ్రీ నేలటూరి వేంకటరామార్యులు పిచ్చయ
గురువు. నేఁడు సుప్రసిద్ధాంధ్ర చరిత్ర వాఙ్మయపరిశోధకులైన డా
శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారికిఁ బిచ్చయగారు మేనమామ

పిచ్చయ్యగారు సహజపాండితీధురీణులయ్యు మహాకవిపదవి క
గలవారు. వీ రనేక యక్షగానప్రాయములైన నాటకములను, విజ
శ్వచరిత్ర మను నొక ప్రబంధమును రచించినారు. ఆ ప్రబంధ మొక
చాలు వారి కీర్తి నాంధ్రవాఙ్మయచరిత్రమున సుప్రతిష్ఠిత మొన
టకు.

బహుధా నవ్యచైతన్యప్రచుర మగు నధునాతన కావ్య ప్ర
మునందుఁ బురాతన ప్రౌఢప్రబంధగిరాంప్రవహాత లగు కవుల రచ
గలవు. కాని యా ప్రాబంధిక ఫక్కిక ననుసరించి ప్రాచీనకృతి
ష్ఠల నతిశయించినట్టివి గాని యా చాయలకుఁ బోయినట్టివి కాని మి
యునవు. ప్రాచీనకవులందుఁ జాలమంది మహాపండితులు. వారి ప్ర
మార్గము క్షుణ్ణము, రానురాను గతానుగతికము నైనది. ఇ
నాఁ డేదో యొక నవ్యత చూపక యా మార్గమునఁ బోయి రస

మెప్పించుట కష్టము. ప్రతిభ కొడిగట్టి, వ్యుత్పన్నత సన్నగిలి యల్పపాండిత్యముతో క్షుణ్ణమార్గమునఁ బోవుట క్షీణయుగలక్షణము. ఆధునిక యుగకవులం దధికసంఖ్యాకు లితోఽధిక ప్రతిభా సంపన్నులు నింతవ్యుత్పన్నులు. ప్రాచీనఫక్కి నాదరించినవారును బ్రతిభాసహాకృతముగాఁ దమ రచనలలో యుగసహజముగాఁ గొంతకొంత నవ్యత నుటంకించినారు. అట్టివారిలోఁ బిచ్చయగారొక రెన్నఁదగినవారు. వారి కావ్య రచనలో సమీచీన మగు ప్రాచీనతయు, ననవద్య మగు నద్యతనతయు గోచరించును.

'కలవు మహాకవీంద్రకృత కావ్యము లెన్నియొ, నైన నన్నియున్
సలలితభంగి మున్ను గల సంస్కృతమాతృకలం గ్రహించి యిం
పలరఁ దెలుంగు చేయఁబడినట్టివి కావున నిష్ఠ పూన్కినై
నలుపుదు నే స్వతంత్ర మగు సన్నుతహృద్యనవ ప్రబంధమున్'

అని కవిగారి పూనిక.

విజయాశ్వచరిత్ర మనఁగనే యువనాశ్వకువలయాశ్వబహుళాశ్వాదిరాజ చరిత్రలు స్ఫురించి వానివలె నిదియు నేదో పౌరాణికేతివృత్త మనిపించును.

'సూతుఁ డిది శౌనకాదిఋషులకుఁ జెప్పె
ననియు నెందో పురాణంబునందుఁ గలుగు
ననియుఁ గొంద ఱీ కథఁ జెప్ప విని రచనకుఁ
బూని తదియ యాధారంబు దీని కరయ'

అని కవిగారే వక్కాణించి యున్నారు. కాని యిది యీ కవిగారి కల్పన యనియే తెలియవచ్చుచున్నది. కల్పనాకథలు కృత్రిమరత్నము లని విశ్వసించు సంప్రదాయవిధేయు లగు పాఠకుల యామోదమును నందుట కట్లు యాథార్థ్యము కల్పించుటయుఁ బౌరాణికతావ్యంజన మొనర్చుటయు నూత్నకథాప్రియు లగు ప్రత్నపథానుయాయికవుల

పరిపాటి. పింగళిసూరన కళాపూర్ణోదయ విషయమున నట్లే చే
పిచ్చయగారు నా పరిపాటిఁ బాటించిరి.

అసలు మన ప్రబంధములు శబ్దప్రధానములు. అందుఁ గథ య
బనమాత్రము. కట్టుకథల పిట్టకథల యనిబద్ధకావ్యముల వ
యటుండఁ గథాప్రధానము లైన కావ్యములు కళాపూర్ణోదయము
టివి లెక్కకుఁ గలవు. అట్టివానిలోఁ గళాపూర్ణోదయముతరు
నంతటి నిగూఢనిబిడసన్నివేశసౌభాగ్యము లేకపోయినను గడమ
ముల మున్నెన్నఁదగిన దీ విజయాశ్వచరిత్రము.

విజయాశ్వచరిత్ర కథాసంగ్రహము :

ఇరువురు నిశాచర మిత్రు లొకనాఁటి రేయిఁ గలిసికొని
ములోఁ దాము కన్న వింతలు ముచ్చటించుకొందురు. అం దొ
శ్రీపురాధిపతి యగు రుచిరాస్యుని పుత్త్రుఁడు విజయాశ్వుఁ డను ల
త్తర సౌందర్యవంతుని గాంచితి ననును. రెండవవాఁడు పాండ్యము
కనకపురరాజధాని శశిబిందుభూజానిపుత్త్రి యగు యశోవతి యతి
సౌందర్యవతి; ఆమె కెవ్వరు నీడు రా రనును. వారల సౌందర్యచర
నా నిశాచరమిత్రులకుఁ బంతములు పడినవి; చివరకు సిగపట్లకు
నకును సిద్ధపడిరి. మఱియొక నిశాచరుఁడు వచ్చి మాయచే నా యిర
నొక్కచోటఁ జేర్చి, ఒక రెఱుఁగకుండ నొకరిని లేపినచో నచ్చెరు
యం దెవ్వ రెక్కువ బాళిగొందురో చూచి తారతమ్యము నరసి
తీర్చెద నను. వా రట్లే చేయుదురు. కాని తగవు తెగదు. మా
నిశాచరుఁడు వా రొకరి కొకరు తీసిపోవువారు కా రని తీర్పు చెప
రాజపుత్త్రియంతఃపురమున కెత్తుకొని రాఁబడిన రాజకుమారుఁడు
నమునకుఁ జేర్పఁబడును. తదుపరి యశోవతి కల ననిరుద్ధుని గన్న ఉ
కన్యవలె వాపోవుచుండును. అంతఁ గలభాషిణికడకు వచ్చు మ
భునివలె నొక సిద్ధుఁ డొకనాఁ డామెకడకు వచ్చి ప్రియునికడ కా

గొనిపోఁగల నని నమ్మఁబల్కి తన యోగాశ్వముపైఁ గూర్చుండఁబెట్టికొని యొక కుట్ర నట్టడవిలో దింపును. అట నొక కాళికాలయము గల దా దేవిని బూజించి మఱి పోవుద మని. సిద్ధుఁడు దేవిపూజకుఁ బూలు తేరఁబోవును. యశోవతి అటునిటుఁ దిరుగుచుండ నట నున్న కాళికాలయకుడ్య శిలాప్రతిమ యొక్క టామెను జూచి ఫక్కున నవ్వును. యశోవతి యా వింతఁ గనుఁగొన నటుఁబోవ నా ప్రతిమ తాను హేమ యను నొక యచ్చర ననియు, జటిలుఁ డను నొక ముని శాపమున నట్లైతి ననియు, కాళికకు బల్యర్థము కపటసిద్ధునిచేఁ గొనిరాఁబడిన రాజకన్యను రక్షించినఁ దనకు శాపమోక్ష మగు ననియుఁ జెప్పి యందుల కుపాయము నుపదేశించును. యశోవతి యామె చెప్పినట్లు, సిద్ధుఁడు కాళికకు సాష్టాంగ నమస్కారము చేయు మనఁగా నెన్నఁడుఁ దన కా తీరు తెలియ దని యాతనినే చేసి చూపు మని యడిగి యతఁ డట్లు చేయువేళఁ జేరువ నున్న ఖడ్గముఁ గైకొని యతని పీఁక నుత్తరించును. అంత హేమ శాపము తీఱి నిజరూపముఁ బ్రాపించును. తలతెగిన సిద్ధుని కళేబరము మాయమగును. అతఁడు నొక దివ్యాకృతిఁ దాల్చి వచ్చును. యశోవతి యతనియుదంత మడుగును. తాను పుష్కరుఁ డను గంధర్వ కుమారుఁడ ననియు, నలకూబరున కాప్తసఖుఁడ ననియు, హేమ శప్తయైన తరువాత నింద్రుపంపున జటిలు నాశ్రమమున నున్న రంభను మొదట రంభ యని తెలియక మోహించి యా మునిచేఁ దానును నట్లు శప్తుఁడనైతి ననియుఁ దెలియఁజెప్పును. అంత జటిలుఁడు నట వచ్చి యశోవతి యడిగినమీఁదట రంభా నలకూబరులును దనచే శప్తులు గావలసి వచ్చిన దని చెప్పును. తరువాత హేమాపుష్కరులు తమ శాపవిముక్తికిఁ గారణభూతురాలైన యశోవతి కభీష్ట మగు ప్రియసమాగమము సంఘటింతురు. యశోవతీ విజయాశ్వులకుఁ గల్యాణ మగును. యశోవతీ పాతివ్రత్యము ప్రాపుగా విజయాశ్వుఁడు సత్యవ్రతుఁడై వదాన్యశేఖరుఁడై కడు విభవముతో రాజ్యము సేయుచుండును. ఇది పూర్వభాగము.

ఉత్తరభాగము: నారదునివలన విజయాశ్వుని ఘనత విని న
యణుండతనిని బరీక్షింపఁగోరును. నారాయణ నారదులు మాఱు
ముల గురుశిష్యులై విశ్వంభరోగ్రశర్మ నామములతో నతనికడ
దురు. విజయాశ్వుఁడు తన సర్వస్వము విశ్వంభరున కర్పించును.
ణునివలె భార్యనుగూడ నర్పించును. హరిశ్చంద్రునివలె నామె తల
గుటకును సిద్ధపడును. అప్పుడు విశ్వంభరుఁడు నిజస్వరూపము నిరూ
యశోవతీ విజయాశ్వులను మీఁరే జటిలముని శప్తులగు రంభాన
బరు లని చెప్పి యికఁ గొంత కాలమునకు సద్గతి నందుదు రని దీ
యంతర్ధాన మొందును.

ఇందలి కథానాయకున కాకాశవాణి యతఁ 'డశ్వం బారో
చిన నెట్టివారికిని నజయ్యుండై యుండఁగలవాఁడు కావున విజయా
డని నామకరణం' బొనర్చు టుచిత మని వక్కాణించినది. కాని నా
రణమునకుఁ దగినట్లుగా నాయకు సర్వారోహణప్రసక్తి పిసరంతె
నీ గ్రంథమున రాదు. అసలు హరిశ్చంద్రకథయందువలె సత్య
పాతివ్రత్య మాహాత్మ్యము నిరూపించుట యీ గ్రంథపరమార్థ
కాని నలకూబరుని సత్యవ్రత మప్రసిద్ధము. రంభ పాతివ్రత్య మ
నక్కఱలేదు. ఆ విషయమున వారిని నాయికా నాయకులుగా గ్రి
చుటలో నౌచిత్యము గల దనలేము. వారు దివ్యులుగా నున్నప్పటిక
మానవులుగా నున్నప్పుడే మహానుభావులైరి. శాపముతో
రూపము మాఱుట కాదు. శీలమున కొక నూత్న మగు నౌన్నత్య
వచ్చినది. రంభ యసలు వేల్పులవెలవెలఁది యైనను నలకూబరుని
దనురక్తయే. నలకూబరుఁడు హరిశ్చంద్రునివలె సత్యవ్రత విషయ
నంత ప్రసిద్ధుఁడు కాకపోయినను నబద్ధము లాడినట్లు గానరాదు.
దుచే నట్టివారిని నాయికానాయకులుగా గ్రహించుటలో నంత యు
పణ లే దనియే చెప్పవచ్చును.

ఇందుఁ గవి తానై కథ చెప్పిన పట్టులు తక్కువ. కథాకల్పన మునకంటెఁ గథన శిల్పమున నాటకపువైపు వాటము లెక్కిన నైపుణి ప్రదర్శించెను. ప్రతిసన్నివేశమును సందందుఁ బాల్గొను పాత్రల హృదయంగమ ప్రసంగములతో నాటకీయముగా నడిపించెను. అసలాశ్వాస విభాగమే నాటకీయముగా నున్నది. ఇందలి పాత్రలు చర్మపుత్త్రికల వంటి శ్రవ్యకావ్యపాత్రలవలెఁ గాక నాటకములోని నటకులవలె మెలఁగును. కవి బహునాటకకర్త యను సంగతి మనము జ్ఞప్తియందుంచుకొనవలె. ఆ పాత్రపోషణము-కాదు-చిత్రణము కడుఁ జక్కఁగాఁ సాగినది. పాత్రపోషణమునకుఁ జిత్రణమునకు నొక యంతరవు గలదు. ప్రసిద్ధేతివృత్తము లగు కావ్యములందుఁ బాత్రప్రవృత్తులు సమయబద్ధములు. అట నా సమయముల (Conventions) కనుగుణముగా నాపాత్రల స్వరూపము నావిష్కరించుటయే పాత్రపోషణము. ఉదా: రాముఁడు ధీరోదాత్తనాయకునిగాఁ బ్రసిద్ధుఁడు. ఈ నాఁడు రామకథను గ్రహించిన కవి యతనిధీరోదాత్తత నా సమయబద్ధముగా నిరూపించినయెడల నది పాత్రపోషణము. కాని ప్రసిద్ధపాత్రలనే కవి యొక ప్రయోజనమాశించి సమయమున కన్యథా తత్స్వరూపమును నిరూపించినచో నది చిత్రణము. ఉదా.: శకునిదుష్టచతుష్టయమున కనిష్టికాధిష్ఠితునిగాఁ బ్రసిద్ధుఁడు. అతని నొక కావ్యమున సజ్జనుఁ డని సమర్థింపఁగలిగినచో నట నా పాత్రకుఁ బట్టిన యోగము చిత్రణ మన్న మాట. ఇఁక నుత్పాద్యేతివృత్తములం దంతయుఁ గల్పన గావునఁ బాత్రచిత్రణమునకుఁ గవికిఁ గావలసినంత యవకాశ ముండును. అటఁ గవి తా నాశించిన ప్రయోజనముల కున్ముఖముగా నాపాత్రలను మలఁచినచో నదియే చిత్రణము. పాత్రపోషణమునందుఁ గంటెఁ జిత్రణమునఁ గవికి నేర్పెక్కువ కావలె. విజయాశ్వచరిత్రమునందలి యితివృత్త ముత్పాద్యము కదా! నాయికానాయకులు ప్రసిద్ధులైనను నిందువారిగుఱించి క్రొం

గొప్ప సంగతులు వినవచ్చినవి. కపటసిద్ధుడు మంత్రస్తంభునివంటి వా
డైనను నచ్చికబుచ్చికలాడుటలో నతనికంటె ఘనుఁ డనిపించుక
నాఁడు. విశ్వంభరోగ్రశర్మలు విశ్వామిత్రనక్షత్రకుల గోత్రమున
జెందినవా రైనను, వారు ధనమును గొని మనుష్యులను విడిచిరి,
విజయాశ్వునైశ్వర్యము నిలువుదోఁపిడి దోఁచి యతనికి నతిసనతికిని
నము లగు కట్టడులు చేసిరి. ఇఁక జటిలుఁడా ! అతనితపఃపటాట
మప్సరసలతో సరస మాడుటకే; అతనికోపము శాపములకే. ఈ క
ప్రవృత్తి కతఁడే కీలకము. ఇవి ముఖ్యపాత్రలు. చక్కఁగాఁ జిత్రింపఁ
నవి. కడమపాత్రలు హేమాపుష్కరులు, మిత్రరాక్షసులు వారి
స్వభావముల కనుగుణముగఁ బోషింపఁబడిరి.

కొన్ని సన్నివేశములు: కథకు సన్నివేశము జీవగఱ్ఱ.
రెంత నాటకీయముగ నున్న కథ కంత రక్తి. ఈ కథ యంతయ
దాదృశసన్నివేశ ప్రధానముగనే నడచినది. ఆ సన్నివేశ విశేషః
లన్నియు వివరింపఁబోయిన గ్రంథము పెరుఁగును.కొలఁది విషయములన
చుక తడవి చూపుదును. 1. మొదటిది యశోవతీ విజయాశ్వుల సౌ
దర్య విషయము రాక్షసులు చర్చించుట. వారి సౌందర్య మిట్లుండు
వరుసగా నొక వందపద్యము లేకరువుపెట్టి వర్ణించుటకంటె ని
పాత్రాంతరములచేఁ జర్చకు దింపుట కథాశిల్పములోని యొక గొ
మెలఁకువ. అదిగాక యిందలి యీ నాయికానాయకులు సామాన్య
గారు కదా! అందమునకు వారిది పెట్టినది పేరు. అందును ననురుల
నగ్గింపఁజేయు టొక విశేషము. రాక్షసులు సహజముగా నంత సౌంద
తృష్ణ గలవారు కారు. ఎంతో యిఁక భరింపరానంత సౌందర్యమై
గాని వారి నాకర్షింపదు. 2. తరువాత నాయికానాయకుల ప్రథమసమా
వేశ మొక వింతైన సన్నివేశము. అప్పటివారి యుద్వేగము, తొలిచ
పువలపు, చెప్పనలవి కాదు. ఆ మఱునాఁడు యశోవతి యంతఃపుర

కలను రాత్రి జరిగిన సంగతిగూర్చి గద్దించి యడుగును. వా రది కల యని నిర్ధారణచేయుదురు. ఆమె కల కా దని నిదర్శనముగా నారాచ వాని కంఠహారము చూపి 'ఇదియుఁ స్వప్నములో లభించెనో !' అని మఱల గద్దించును. వారలు వెలవెలఁబోవుదురు. అది యొక చిత్రమైన సన్నివేశము— అద్భుతరసావహము. 3. జటిలు నాశ్రమమున నున్న రంభ నామె రంభ యనియుఁ, దన కాప్త సఖుఁ డగు నలకూబరుని ప్రియురా లనియుఁ దెలియక మోహించి శప్తుఁ డైన పుష్కరుఁడు నలకూబరునితోనే తన శాపవృత్తాంతముఁ జెప్పుకొనుట యొక సున్నితమైన సన్నివేశము. 4. విజయాశ్వునికడ విశ్వంభరుని కాపట్యవిజృంభణ మొకటి దీర్ఘముగా సాగినది. త్రివిక్రమునివలె నతనిసర్వస్వము నాహరించినాఁడు విశ్వంభరుఁడు. అతని ధర్మపత్నినే ప్రతిగ్రహించినాఁడు. ఆమెతో నతని సమావేశముహృదయము నదిలగొను ఘట్టము. అతఁడేదో యొకనెపము వెట్టి తప్పు లెన్నువాఁడు. విశ్వంభరుఁడు కడు ముదుకఁడు, 'కొక్కిబిక్కి యైన దంతములుఁ గొంకిరిపోయిన కాళ్లు వాఁడి గోళ్లుఁ జూ, డ్కికి వెగటైన యెమ్ములును- గిల్లిన నెత్తుకు లేని దేహముఁ।వికృతపురోమముల్, వడఁకు వేసటయున్, ముదికంపు, కాసలోనికిఁ జనినట్టి కన్నులును' ఇది యతనివాలకము. చెలు లెంత వల దని చెప్పినను వినక మగనియాశ మానక యతని కడ కేఁగినది యశోవతి. అతఁడు నిద్ర నభినయించుచుండెను. అపు డామె 'కూరుకుఁజెంది యున్నపుడు గొబ్బున మేల్కొనఁజేయు టెంత యు న్నేరము ... మిన్నకుందునో! చేరువ కేఁగి లేపుదునో, చీరిన నెవ్విధి కోపగించునో'' వల దని యున్న లేచి కని వచ్చినదానవు వచ్చినప్పుడే । దెలియఁగ మేలుకొల్పఁదగదే యని నాపయిఁ దప్పుఁ బూన్చి తా నలుక వహించునో' యని కొంకుచునే సిగ్గుపట్టున కింత చేరినదో లేదో —

'తటుకున మేలుకొల్పినవిధంబున నై పడలంగ నీల్గి తా
నటునిటు శయ్యపైఁ బొరలి యల్లనఁ గన్నులు విచ్చి యంగు
ళ్లిటచిట నెట్టిక ల్విఱిచి చేతులుఁ గాళ్లు విదిర్చి లేచి యం
తట నతఁ డావులించి కనెఁ దచ్ఛయనాగ్రతలస్థఁ గోమలిన్'
'కని కినిసి పండ్లు గీటుచుఁ
గనుదోయిని నిప్పు లొలుకఁగా భీతిలు లా
గున నార్చి యశోవతిపైఁ
దన యధికారంబు నెఱపఁ దలఁచి యదయుఁడై'

'ఆజ్ఞ గొనక శయ్య నంటఁ దగునె' యని
'ఈ సౌధంబున ని ట్టలంకృతులు నీ శృంగారముల్ చిత్రముల్
వీనంబుం గొఱగాని వాసనలు దివ్వె ల్గిక్వ లీ యందముల్
మా నంపత్తికి లోటు వచ్చు నని యే మాత్రంబు యోజింప
రా, నంసారుల కిట్టి వైభవము గోరం బాడియే చెప్పుమా !
'ఈ కార్యంబుల నేమి లాభ మయయో యిబ్బంగి నా విత్త
బొకార్పం దలపెట్టు టేల! ఇది యింపో పెంపొ యే పతానొక
నాకుం దోఁచఁగ లేదు నీదుమతి మన్యాయంపు రా జెవ్వర్తి
నీకున్ బోధనఁ జేసి పంచెనొ ననున్ నిర్భాగ్యనిం జేయఁగన్

'నీ! పొగరు నడంచి నీ మగని బూని మేరుఁగఁ జేతుఁ జూడు
"అలరి వృద్ధుఁ డీ ఖలున కంగనయై కొఱ ! పుట్టి మున్గెనా
వైశమ బోవ కున్న ? పయివచ్చిన దేమియు లేదు; ఇంతలో
బాళి నహింపలేఁడొ! యని భక్తియు రక్తియు వీడి యుండి య
వేళకు మెల్లఁగాఁ బరిభవింపగ వచ్చితివే ననుం బళీ!"

అని యొక్కపెట్టున ఝుణాయించినాఁడు విశ్వంభరుఁడు. తరు
దల్పముక్రిందఁ దానే దాఁచిన యొక కత్తి తీసి 'నను ... ఖం
దీనిని నీవే యనిపించియుండు' వని యామెపై నేరము మో

మె తా నే పాపము నెఱుఁగ నని వాపోవుచుండఁగా నది నరేశాని
ను మును శివునివలనఁ బొందిన యొకానొక వరముప్రకార మిపుడు
చే ఖండింపఁబడితినేని వెంటనే యౌవనవంతుఁడ నగుదు ననెను. ఆమె
సేమిరా యది తనవల్లఁ గా దనెను. అతఁడు తానే తలఁ దఱుగుకొను
కు సిద్ధపడెను. అంతట నామె యెట్లును దప్పదుగదా యని, అతని
ాప యథాక్షరముగఁ బాటింపు మని మగనియాజ్ఞ కదా యని విధి
క తానే యతనితల ఖండించెను. అంతవిశ్వంభరుఁడు "ఆ నారీమణి
పవ్విధంబున నిజాజ్ఞాధీనయై దు్రింప, నగార్తి నేఁ జచ్చితిఁ జచ్చితిం
చిపె నన్ ఖండింపఁగాఁ బూనె రమ్మాత్మ నగ్గావుమ యంచుఁ జచ్చునపు
మారీచుఁ డెట్లార్చెనో। తా నా లక్ష్మణుఁ జేరి, యట్లటచి యంతం
ిందఁ గూలెక్ వెర్క' మటే లేవలేము. అది గురుశిష్యు లిరువురు నిది
ఒకే చేసికొనిన యేర్పాటు. వెంటనే యుగుర్రిఁ డింతంతవరాని గల్లంతు
సెను. అప్పుడా మొగసాలకావలి గాయుచున్న విజయాశ్వుఁడు రయ
ున వచ్చి యుగుర్రినివలన జరిగిన యుదంతము విని తా నుగ్రుఁడై
ార్యము జంప నుంకించెను. అంత విశ్వంభరుఁడు నిజస్వరూపమునఁ
ిత్యక్ష మయ్యెను.

కథ యద్భుతముగఁ బ్రారంభింపఁబడినది. అద్భుతముగా నంత
ునది. నడుమను నద్భుతరసమునకు వలసినంత ప్రసక్తి గల్గినది. కావున
ందలి యంగిరస మద్భుత మగునా ? అంగిరస నిర్ణయ మాధికారికేతి
ృత్త పర్యవసానమునుబట్టి యుండును. ఉదా: మహాభారతము నవరస
రితమయ్యు శాంతరసప్రధాన మైన దని యార్యులమతము. అట్లే
ాచినచో విజయాశ్వచరిత్ర మద్భుతరసపర్యవసాయి కాబట్టి యది
ద్భుతరస ప్రధాన మైన దనియే యనవలసివచ్చును. కాని యిందలి
ూర్వోత్తరభాగములు రెండును రెండు ప్రత్యేకకథలవలె నున్నవి.
త్తరార్ధకథ పూర్వార్ధపరాపేక్షముగ సాగిపోయినది అందుచే నేభాగ

మున కా భాగమునకే రసనిర్ణయము చేయుట సమంజసము. పూ
ర్ధము శృంగారసారాంశ మగు నాయికానాయకుల సౌందర్యప్రశంస
ప్రారంభమై వారి సంగమముతో నంతమైనది. ప్రాసంగికేతివృత్త
జటిలోపాఖ్యానమునందును శృంగారముగలదు. కావునఁ బూర్వార్ధమం
ప్రధానరసము శృంగారము. అద్భుత మంగము. ఉత్తరార్ధమున శృం
రపుటుబు సొక్కింత పుట్టినది కాని యట నది రసస్థితికి రాలేదు. విజ
శ్వుని దానవీరము ధర్మవీరము బాగుగనే ప్రదర్శింపఁబడినవి. కరుణ
పొడసూపినది కాని యంతమున నాకస్మికవిఘ్నసాక్షాత్కారము, నాయి
నాయకాదులజన్మరహస్యములుఁ దెలియవచ్చి యచ్చెరువు గొల్పు
జూడ నద్భుతమే యుత్తరార్ధాంగిరస మనవచ్చును.

రచన: నెల్లూరినెఱజాణ తిక్కనగారిలేఖినిపోకడ యొకవడి
దీర్పఁబడినది. ప్రాబంధికము లగు వర్ణనములును బలుకుబళ్లును గల
కాని 'ముక్తసరి'గా. స్తుతులందు నాశ్వాసాంతములందుమాత్ర
గర్భబంధాదిచిత్రకవిత్వపుకసరత్తు. వర్ణనలందే యింత యనుప్రాసప్ర
మైన రచన. కడమగ్రంథ మంతట (అసలుగ్రంథమునఁ బద్యము
రెండువేలపై చిలుకు. ఆపై చిలుకుపోను) నిరాడంబరము, ధారాళము
సార్థకముగా సాగినది రచన. ఆలంకారికముగాఁ జెప్పవలె నన్న వైద
రీతి, కైశికీవృత్తి, ప్రసాదగుణము, ద్రాక్షాపాకము నిందలిరచన
బ్రధానలక్షణములు.

'ఎక్కుడు తత్సమోక్తు లెనయింపక దీర్ఘసమాసకల్పనల్
దక్కి విశేషవర్ణనల దవ్వొనరించి నిగూఢశబ్దముల్
పిక్కటిలంగనీయక నవీనముగాఁ గనుపట్టుభంగి నే
నిక్కృతి నల్పి వేంకటగిరీశ్వరునిం దదధీశుఁ జేసెదన్'.

ఇది యీ కవిప్రతిజ్ఞ. యథాక్రమముగా నిర్వహింపఁ బడినది. అస
పద్యమునందే శబ్దార్థము లెట్లు పొందుపొసఁగి యున్నవో గ్ర
మంతట రచన యట్లే యున్నది.

గ్రంథమునం దలంతియలంతి దోషము లటనట లేకపో లేదు. కాని యింతటి యుత్తమకావ్యమునుండి యెత్తి చూపింపం దగినంతటివి కావు. యన్వేషింపవలయును. చూడుండు కవిగారి వాక్యములు:

'ఇలను మహాప్రవీణు లన నెన్నిక కెక్కిన కాళిదాస ము
ఖ్యులు సయితంబు దాము జనకోటికి నెల్ల మనఃప్రియంబుగాఁ
బలుకఁగ లేకపోయిరఁట! పండితసంతతి తృప్తిఁ జెందఁగాఁ
బలుకుట కింక నా తరమె పామరుఁడన్ రహితావధానుఁడన్'

'వినను వేంకటేశ్వరదయాపరిలబ్ధ కవిత్వధార నా
లోన నడంపలేక కవిలోకము మెచ్చిన మెచ్చకున్న నే
మైనను నయ్యె నం చిటు మహాకవియుంబలె యీ ప్రబంధమున్
బూని రచించినాఁడను; అపూర్వమనోగతచాపలంబునన్'

'ఇది చదివిన మఱియొక కథ
మది కింపుగఁ దోఁప దెట్టి మనుజున కైనన్
ముదమున రేలుంబవళులు
వదలక యిదె తలంచుచుండవలయుఁ జుండీ'

తుదిపద్యమునం బ్రకటింపంబడిన కవిగారి యాత్మవిశ్వాసము ప్రశంసనీయ మైనది. ఇది పండితప్రకాండులు శ్రీయుతులు వేదము వేంకటరాయశాస్త్రిలుగారికి,దుర్భా సుబ్రహ్మణ్యశాస్త్రిలుగారికిని గడుం బ్రియము గొల్పిన కావ్యమంట. ఈ యిరువదవశతాబ్దియుత్తమకృతులలో నిది యొకటి యని నిక్కచ్చిగా వక్కాణింపవచ్చును.

ఆంధ్ర గేయ వాఙ్మయము.

శ్రీ కేతవరపు వేంకటరామకోటిశాస్త్రి M. A.

ప్రతిభావ్యుత్పత్తు లాధారముగఁ గల్పనావైశిష్ట్యముతో
దయ హృదయంగమముగ రసపరిపుష్టి గావించు వచస్సమూ
వాఙ్మయము. అందు, మేధాశక్తి సంయుతమును, సంభావితవ
తంత్రీలయసమన్వితమైన భాషలో భావోజ్జృంభణముగ మన
రముగ, నుత్కృష్టముగ వ్యక్తీకరింపఁబడినచో నది కవిత్వము. ఆంధ్ర
త్వము నాల్గు విధములుగ విభాజ్యము. ఆశు, మధుర, చిత్ర, విస్త
లను భాగము లవ్వి. మార్గ, దేశి యను నింకొక విభాగమును బ్ర
మున నున్నది. మధురకవితాశాఖకు దేశియు, మిగిలిన శా
మార్గయు సంబంధించినవి. తంత్రీలయ సమన్వితత్వ మనునది గా
శము. ఇది ప్రధానముగాఁ గలిగినది 'గేయము. గాతుం యో
గేయమ్'. ఈ గానాంశమును గర్భమునం దిముడ్చుకొని మిగిలిన
తాగుణములను జూచాయగాఁ గలిగినది పదము. గానాంశమును
చేయుని కవితాగుణములప్రోగు పద్యకవిత. కనుక గేయమును,
మును, పరస్పరసంబంధము గలవి గనుక రెండింటిని బదకవిత్వ
వచ్చును. అపుడు కవితాశాఖలు రెం డగును. పద్యకవిత, పదక
ఈ రెండును రెండు ప్రయోజనముల నాశించి ప్రాదుర్భవించినవి.
ల్లోకము నలరించి, సారస్వతప్రతిష్ఠ నంపాదించి, యుగములతరబడి
త్వము నంది మార్గదర్శియగునది పద్యకవిత. పామరజనానందప్రతిపా
గానాంశ మాత్మగాఁ గలిగి తనయస్తిత్వమును నిలుపుకొనుటకు య
చునది పదకవిత. ఇది కేవలము లయనియమబద్ధము. అధికనియ
వంతము చేసి దీనికిఁ బద్యకవితతోఁ దౌల్యము నేర్పఱచుటకుఁ
యత్నమే ద్విపద కావ్య విరచనము.

మార్గ, దేశి, విభేదముల ననుసరించి పదకవిత దేశీయము, అనఁగా మధురకవితాశాఖకుఁ జెందినది. ద్విపదను వదలినచో గానప్రధాన మైన రచనయే మిగిలి గేయకవిత యగును. ఈ గేయకవితను నెనిమిది విధములుగ కీ. శే. వంగూరు సుబ్బారావుగారు విభజించిరి. 1. కృతులు. 2. కీర్తనలు. 3. మంగళహారతులు. 4. ఏలపాటలు. 5. తత్త్వములు. 6. చూర్ణికలు. 7. జావళీలు. 8. హరికథలు. (కవిత్వవేది) మొదటి రెండింటిని వటుంచి మిగిలినవానిని బరిశీలింతము. మంగళహారతు లనునవి స్త్రీలపాటలు. అందుఁ గేవలము మంగళహారతులే గాక, నోములపాటలు, జోలపాటలు, తలుపుదగ్గఱపాటలు, మేలుకొల్పుపాటలు, పాన్పుపాటలు, బొమ్మపాటలు, తలంటుపాటలు, తలంబ్రాలపాటలు, దంపుడుపాటలు, తిరుగలిపాటలు, ఇత్యాదినానావిధము లైన స్త్రీలు పాడుపాట లన్నియు నందుఁ జేరును. ఈ విధము లైన పాటలను శ్రీ నందరాజు చలపతిరావు మొదలైనవారు సేకరించి ముద్రించినారు. ఏలపాట లనునవి సవిలాసముగా యువకులు కూనరాగము దీయుచుఁ బాడుకొను శృంగారాన్వితము లైన పాట లని, కదిరీపతి వ్రాసిన శుకసప్తతిలోని "వీధి నేఁగెడు ప్రౌఢవిటుఁడు పాడెడు వింత యేలపదా లట్టె యాలకించు"(సూర్య. ని)అను పద్యములవలన నూహించుటకు వీ లగుచున్నది. తత్త్వములు వైదాంతికములు. యాథార్థ్యప్రబోధకములు. యాథార్థ్య మనఁగా బ్రహ్మపదార్థము. పోతులూరి వీరబ్రహ్మముగారి రచనలు తత్త్వములే. అందు సాంకేతికత యధికము రసభావములకు స్థానము లేదు. చూర్ణికలను జూర్ణకము లనియు నందురు. ఇది వచనరచనాభేదమని గీర్వాణాలంకారికుఁ డైన వామనుఁడు పేర్కొనెను. తాళ్లపాక పెదతిరులాచార్యుఁడు దీనిని గ్రహించి 'తాళగంధిచూర్ణకపదము'లని పదకవితలోఁ జేర్చి వ్రాసెను. ఇవి విరక్తభావమును సూచించు పదములు. జావళీ లనునవి కేవల శృంగారాన్విత

ములు. దాసు శ్రీరామకవిగారు జావళీలు వ్రాసిన చాలమంది
ముఖ్యులు. హరికథ లనునవి నేటి మనకును సుపరిచితములే. ఏకపా
చేతఁ బ్రయోగింపఁబడు నాటకమువంటి దీ హరికథ. భగవంతుని వి
క్రీడలను రాగతాళాభినయములతోఁ బ్రదర్శించుట కను వగు ర
హరికథ. నేడు కాంగ్రెసు హరికథ, గాంధీహరికథ మొదలైనవి
నవి. ఈ హరికథతోపాటు బుఱ్ఱకథను, జంగంకథను గ్రహింపవచ్చు
ఈ మూఁడును పామరజనోపయోగమునకే యుద్భవించినను హరి
యనునది పైస్థాయిలో నున్నట్లు కనుపించుచున్నది. ఇఁక మిగిలి
కృతులు-కీర్తనలు. 'కృతు లనఁట తోడనే శ్రీ త్యాగరాజు స్మృతి
దగులుచున్నాఁడు' అని 'కవిత్వవేది'. ఈ యభిప్రాయముతో సుబ్బా
వుగా రట్లు విభజించియుందురు. కాని దేశమునఁ దాయ్యగరాయకృ
లని యెంత వ్యవహార మున్నదో త్యాగరాయకీర్తన లనియు
యున్నది. కృతి యను శబ్దమునకు గ్రంథ మను నర్థమే రూఢము. కీ
యనఁగాఁ గథనము, స్తుతి యను నర్థము లున్నవి. ఇట్టి విశేషార్థ
కృతికి లేదు. కనుకఁ గృతి యనునది యొక విశేషాంశముగాఁ బేరొ
కుండఁ గీర్తన యనుటయే చాలు ననియు, సమంజస మనియు నా
ప్రాయము.

కీర్తనయందు విషయకథనము, ఎదిరి స్తుతియు నుండవల
గుణములు. ఈ రెండింటిని నిముడ్చికొని ప్రాచీనములై మ
లభించినవి కృష్ణమాచారి సంకీర్తనములు. సింహగిరి నృసింహస్వామి
నుద్దేశించి చేసిన ప్రార్థనము లవ్వి. వానికి సింహగిరి నరహరివచన
లనియుఁ బేరు గలదు. భక్త్యావేశముతోఁ గూడిన విషయకథన
అనఁగా స్వామివారిచరిత్రి చెప్పుట, కృష్ణమాచారి రచనయం దధిక
అదియే స్తుతియందుఁ బర్యవసించును. వానినడకనుబట్టి చూడఁగ వా
వచనము లనుటయే యుక్త మనిపించుచున్నది. అనఁగా గానాం

ాల తక్కువ యనుట. తరువాతఁ బేర్కొనవలసినది తాళ్లపాక అన్న
మాచార్యునివి. ఇతనివి నిజమైన కీర్తనలు. ఇతఁడు విష్ణుభక్తుఁడు.
తని కీర్తన లన్నియుఁ దిరుపతి వేంకటేశ్వరస్వామి వారికి సంబంధించి
వి. ఇతని కీర్తన లన్నియు నేఁడు లభింపవు. లభించిన వానిలో స్తుతి
మంగి. కథన మంగము. ఈ కీర్తనలయందు భక్త్యంశ మెంత
మున్నదో, శృంగారాంశ మంత యున్నది. రెంటను భగవంతునియందే
క్యమగును. తరువాతివాఁడు తాళ్లపాక పెదతిరుమలాచార్యుఁడు.
తఁడు రచించినవి వేంకటేశ్వర వచనము. కృష్ణమాచారివలె వచన
ములు వ్రాసినాఁడు. వీనికి 'వైరాగ్యవచనమాలికా గీతము'లను పే
న్నది. వచనములే యయ్యును సంగీతాంశ మధికముగ నున్నట్లు మన
ందువలన గ్రహింపవచ్చును. ఈ గీతములం దధికముగా వేదాం
ము, పరమార్థము, శరణాగతి మున్నగునవి వివరింపఁబడినవి.
తఁడు శృంగారసంకీర్తనలు, శృంగారదండకము, అధ్యాత్మ సంకీర్తనలు
మొదలైన యితరకృతులనుగూడ రచించెనఁట. అటుతరువాతఁ బ్రసిద్ధి
చెందినవాఁడు క్షేత్రయ్య. ఇతఁడు వ్రాసినవి పదములుగా వాడుకలో
నున్నవి. ఇందు శృంగారభావవ్యక్తీకరణ మధికము. ఇవి యభినయాను
కూలములు. శ్రీ విస్సా అప్పారావుగారు "క్షేత్రయ్యపదములు" అను
గ్రంథమును బ్రకటించినారు. ఈ పదములను బ్రచారములోనికిఁ దెచ్చి
నది వారే. నటరాజ రామకృష్ణ యీ పదముల నభినయించుచు దేశ
సంచార మొనర్చినారు. ఒనర్చుచున్నారు. సంగీతమునకును, అభిన
యమునకుఁ దగినవి యీ పదములు. తరువాత వచ్చినవి త్యాగరాజు
కీర్తనలు. ఇందంతయు భక్త్యంశమే, గానయోగ్యమే. అన్నమయ్య
శృంగారసంకీర్తనాంశ మిన్నూ రేండ్లతర్వాత క్షేత్రయ్యగాను, అధ్యాత్మ
సంకీర్తనాంశ మటుతర్వాత నూ రేండ్లకుఁ ద్యాగయ్యగాను నవతరించె
నను కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వాక్యము సమంజసముగా

నున్నది. రామదాసు కీర్తనలును నీ సందర్భమున(బేర్కొనవలయు
ఈకీర్తనలయందు భక్తి, దైన్యము, నిరసన, ముప్పేటగా(బెనవేశ
భగవంతునియందు లీన మగు గుణవిశేష మొకటున్నది.

ఈ భక్తి, శృంగారగేయములతో పాటు వీరగేయములును గొ
యున్నవి. వానిలో ముఖ్యములు బొబ్బిలికథ, దేసింగురాజుకథ, కా
మరాజుకథ, కామమ్మకథ, చెన్నపరెడ్డికథ, గాంధీపదము మొద
నవి. వీనియందు(గథాకథనము ముఖ్యము. దేశీయమును స్థాని
మును నైన యభిమానమును రేకెత్తించు గుణ మీ గేయము
దున్నది. ఈ గేయవాఙ్మయమున సత్త్యాంశమునకంటె(గథాకథనా
శమే మిక్కుటముగా నున్నది. సుబ్రహ్మణ్యకవి విరచితమైన యధ్యా
త్మరామాయణము, ఇతరుల లక్ష్మణమూర్ఛ, కుచ్చలకథ, లంకాయ
గము, ఊర్మిళనిద్ర, పాటలభారతము, ఇత్యాదు లన్నియు(గథన
ధానములే.

నేటికాలమున జానపదవాఙ్మయ మనుపేర నీ జాతిరచన లధి
ప్రచారమున నున్నవి. వీనిని సేకరించి ప్రచార మొనరించు వారిలో
ప్రముఖులు శ్రీ నేదునూరి గంగాధరము, శ్రీ టేకుమళ్ళ కామేశ్వరరా
శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, శ్రీ బి. రామరాజు, శ్రీ ఎఱ్ఱోజు మా
వాచార్యులు, శ్రీ తూమాటి దోణప్ప, శ్రీహరి ఆదిశేషు మొదలై
వారు. జానపదవాఙ్మయ పరిశీలన మనునది వాఙ్మయజిజ్ఞాసువునకు
డొక కొలమానము.

ఈ గేయవాఙ్మయమున గానాంశమే గాని, కవిత్వాంశ ముం
దనియు, ఈ గేయము పామరులకేగాని, పండితులకు(గా దనియునం
వ్రాసియున్నాను. నియతము కాకపోవుటచేత గేయములు విరివిగా(బుట్ట
చుండును. ఈ రచనకు భాషాపాండిత్య మక్కఱలేదు. భావౌన్నత్య
మక్కఱలేదు. అశువుగా నోటికి వచ్చినట్లు పామరుడు పాడుకొను

టమే గేయము. ఇది నిరసన గాదు. యథార్థము. అన్నమయ్య, క్షేత్రియ్య, త్యాగరాజు మొదలైనవారి రచనలలో భావుకత లేకపోయినను, భక్తి, సుష్ఠుత కలిగిన భాష, యున్నవి. అవి గానముకొఱకే యేర్పడిన వగుటఁ గొంత పరిచారములో నున్నవి. భక్తి విషయమునఁ బండితపామరులకు భేదము లేదు. గానము సర్వజనసేవ్యము. కనుక నీ రెండింటిని నిముడ్చుకొనినందున వారి గేయము లుచితపరిచారమున నున్నవి. సంగీతవిద్వాంసుఁడు రాగ మాలపించి పాడినపుడే యా గేయములు ప్రాణవంతము లగును. ప్రతిభావమును వ్యక్తముచేయుటకు భాష యవసరము. సంగీత మాలపించవలయు నన్న భావమును వ్యక్తము చేయుట కెంత భాష యవసరమో యంతమాత్రమే యా గేయములం దున్నవి. ఆ గేయము లాధారముగా మనము సంగీతము నాస్వాదింపవలయునేగాని కవిత్వ మాశింపరాదు. కనుక గేయములు వాఙ్మయమునఁ జేరఁగలవుగాని కవిత్వమునఁ జేరవు.

ప్రతివాఙ్మయమును మొదట గేయరూపముననే యుద్భవించి తరువాతఁ గ్రమోన్మీలనము చెంది పద్యకవిత పెంపొంది వచన మావిర్భవించు నని వాఙ్మయవేత్తల యభిప్రాయము. కావచ్చును. ఈ గేయములకు సార్వజనీనత, సార్వకాలికత పట్టవు. వీనియ స్థిత్వము నశ్వరము. లేకపోయినచో నన్నయకుఁ బూర్వమం దున్న గేయము లన్నియు భారతముతోపాటు మనకు లభించవలసినవి. ఈ గేయములు కావ్యములవలె నుత్కృష్టము లైన వే మైనచో నాఁటిప్రజలు వానిని భద్రపఱిచియుందురు. తాత్కాలికప్రయోజనము నాశించి యుద్భవించినందునఁ బ్రజలకు వానియం దలనభావ ముండుట సహజము, జ్ఞాపక మున్నవారు కులాసగ బాడుకొనుచుందురు. వానిని విన్నవారు పాఠభేదములను లెక్కచేయక తాము బాడుదురు. ఈ విధముగా వికలిమూలముగాఁ గొంతకాలము ప్రచారమున నుండును. నశించును. మఱలఁ గ్రొత్తగేయ

ములు పుట్టెను. అవియు నంతియు. ఈనాఁడు మనకు లభించిన జా
దను లన్నియు నర్వాచీనములే. అందలి కాలక వైచిత్రిగాని, పదగుంఫ
ముగాని యర్వాచీనతనే నిరూపించును. అనఁగా ప్రాచీనము
జానపద గేయములు నశించిన వన్నమాట. నశింపు వాని కొక ల
ణము. నేఁడు ముద్రణము మన కున్నందున లభించిన వానిని నచ్చొ
చుకొనుచున్నాము. అచ్చు వేయించుట శాశ్వతత్వమును నేర్పా
చేయుట గాదు. అది యా రచనలో నుండవలసిన గుణము. జానపద
లం దది లేదు. శ్రీయుత పింగళి లక్ష్మీకాంతముగా రనినట్లు 'పదకవిత
మెంత నిసర్గమధురమును నిరాడంబరమును నయినను ప్రౌఢవాఙ్మ
మున స్థాన మాసింపక, గాలిలోనే సంచరించుచుఁ, బుట్టుకదార్ఢ్యము
బట్టి కొంతకాలము సజీవమై యుండును. (ద్వి. భా. ఉపో. 17 •)

ప్రతిజాతికిని జానపదగేయ వాఙ్మయావిర్భావ మనివార్యము. ఆం
భాష యజంత మగుట సంగీతానుకూలత నైసర్గికము. కనుక నీ భా
యందు గేయవాఙ్మయము విరివిగాఁ గలుగుట కవకాశ మెక్కు
వాఙ్మయప్రయోజనములలో బుద్ధివికసనము, హృదయానందము, ప్ర
ఖములు. దేశీయ మైన జానపదగేయసముచ్చయము హృదయము
కార్ద్రత చేకూర్పఁగలదు గాని బుద్ధివికాసమునకుఁ దోడ్పడ దని
యభిప్రాయము. అనఁగా నీ గేయవాఙ్మయమునకు నానంద ప్రతిపాద
సామర్థ్య మొకటియే గుణ మనుట. వాఙ్మయప్రయోజనద్వ
మును నిముడ్చుకొనునదియే ప్రౌఢవాఙ్మయము. అదియే నన్న
మార్గానుయాయులసృష్టి. ప్రజాబాహుళ్యముపై గేయమున కున్న ప్ర
త్వము పద్యమునకు లే దనవచ్చును. ఈ రహస్యమును గ్రహించి
పాల్కురికి సోమనాథాదులు శైవమత ప్రచారమునకు ద్విపదను గ్రహి
చిరి. గ్రంథ మంతయు నొకేఛందమున వ్రాయు నాచారము సంస్కృ
మునను, ఆంగ్లమునను నున్నది. సంస్కృతమున గ్రంథ మంతయు

• ద్విపద భారతము. ఉపోద్ఘాతము. పుట. 17.

గాకపోయినను సర్గ మొకఛందమున వ్రాయుట కలదు. భావానుగుణముగ ఛందమును మార్చుకొనుటలోని గుణమును గ్రహించిన మొదటి వాఁడు నన్నయయే. తాను శైవుఁ డయ్యును మతప్రచారమునకుఁ గాను కావ్యత్వమును జాఱవిడువఁ జాలని వాఁడు కవిరాజశిఖామణి యైన నన్నెచోడుఁడు.

ఇతఁడు తన కుమారసంభవమును భావానుగుణముగ ఛందములను మార్చికొనియే రచించెను. పాల్కురికి సోమనాథుఁడు మతప్రచారము ముఖ్యముగ నెంచినవాఁ డగుటచేత నేకధాటిగ జానపదులు పాడుకొనుటను వీ లగునట్లు ద్విపదలనే గ్రహించినారు. అనఁగా నేకాగ్రత కలిగి, భావరహస్యగ్రహణశక్తితో, నానందముద్రాముద్రణమున కర్హమైన హృదయపుటమును విప్పి చదువవలసిన గ్రంథములు నన్నయమార్గానుయాయులవి. ఆవేశముతో, వేగవంతముగఁ జదువవలసినవి సోమనాథాదులవి. ఇట్లనుటవలన నా యా గ్రంథపఠనములవలన నా యా గుణములు పాఠకుల కేర్పడఁగల వని చెప్పుట. ఆనందము రెండింటివలనను బొందవచ్చును. సోమనాథుఁ డా ప్రచారము నాశించియే గానానుకూలత యధికముగాఁ గల దేశిచ్ఛందము లైన రగడలనుగూడ వ్రాసినాఁడు. బసవరగడ, సద్గురురగడ, గంగోత్పత్తిరగడ, బసవాఢ్యరగడ మొదలైన రచనలు పండితులకు సుపరిచితములే. రగడసంగీతానుకూలము నవ విధరగడలకును రాగతాళానుసంధానము కస్తూరి రంగకవి మొదలైన వారు చేసియున్నారు.

దేశీయము లైన యీ రగడలు మాత్రాఛందస్సంబంధములు. నన్నయకుఁ బూర్వమం దున్న శాసనములం దీ రగడ లక్కడక్కడ నున్నను నన్నయ తన భారతమున వాడలేదు. నన్నెచోడుఁడు వాడలేదు. 1. తిక్కన వాడలేదు. ఎఱ్ఱనయుఁ దన గ్రంథముల వ్రాసినట్లు కానరాదు. శ్రీనాథుఁడు వ్రాసినాఁడు. పెద్దనాదులు వ్రాసినారు. శ్రీనాథుఁడు

మణికర్ణికాప్రభావవర్ణనమున హరిగతిరగడ వాడినాఁడు. [1] పెద్దనా
బంధికులు వనవిహారపుష్పాపచయ సందర్భమున రగడలను వ్రాసి
ప్రాచీనకాలమున నీ రగడలు దైవస్తుతిపరము లనియుఁ బ్రబం
లందుఁ బుష్పాపచయసందర్భమున నాయకుచేఁ బాడుచు, యువతు
దురు గాన, నట్టి సందర్భమున గానయోగ్యము లగు నీ రగడలను
ధకర్త లుపయోగించియుందు రను [2] శ్రీ నిడుదవోలు వేంకటరా
యభిప్రాయము సమంజసముగనే యున్నది. కాని తరువాతిప్రబం
నైన, చింతలపూడి యెల్లనార్యుఁడు తన రాధామాధవము ద్వి
శ్వాసమున రాయబారము నెఱపుటకుఁగాను ప్రత్యక్షమైన
శ్రీకృష్ణుని స్తుతించు సందర్భమున హరిగతిరగడ వ్రాసియుండుటచే
పింగళి సూరన్న తన కళాపూర్ణోదయ ద్వితీయాశ్వాసమున మణి
రుసతీర్థయాత్రాసందర్భమున రామభద్రుని స్తుతించుటకుఁ దురగ
రగడ వాడియుండుటచేతను, బ్రాచీనకాలముననే రగడలు దైవ
రము లని యనుకొనుట కవకాశము లేదనియు,గానయోగ్యమైన స
ములందు నెల్లయెడల నైచ్ఛికముగ రగడలు మార్గకవితాగ్రం
లందు వ్రాయుట కల దనియు మన మూహించుకొనవచ్చును.
నను వృత్తముల కున్న యాదరణ కావ్యములందు రగడలకు
అసలు వానియందు గానయోగ్యతయే గుణవిశేష మగుటవలన
యా స్థితియం దున్నవి. దేశీఛందస్సుప్రభావము మార్గకావ్యము
నంతమాత్రమే.

శ్రీకృష్ణరాయల తరువాత దక్షిణాంధ్రదేశమున యక్షగా
దేశీరచన లభివృద్ధిమైనవి. అవి ప్రౌఢవాఙ్మయనిర్మాణమునకుఁ
వాతివారికి మార్గదర్శకము లగుట కశక్తములై నంతమున క్షీణదశ

---

1 కాశీఖండము. ఆశ్వా. ౭. పుట. 355

2 ఉదాహరణ వాఙ్మయ చరిత్ర - సాహిత్య సమీక్ష. పు 71

వార్య మైనది. క్రమముగా దేశమునఁ బండితదోషము సడలినది. పాండిత్యతృష్ణ నశించినది. రాజ్యము పరహస్తగత మగుటవల దేశీయ భాషావాఙ్మయములు మూలఁబడినవి. పరభాషావాఙ్మయపఠన మని వార్య మైనది. దేశభాషాజ్ఞానము లేమిఁ బూర్వగ్రంథములు కొఱుకుడు వడుట మానినవి. ఆంధ్రశబ్దజ్ఞానము లేని ప్రజాబాహుళ్యమునకు దేశ భాషయందలి మాధుర్యమును జవి చూపించి, యభిమానమును రేకెత్తించి, దేశభాష మూలఁబడకుండఁ జేయవలసిన తరుణము వచ్చినది. ఆ తరుణమున జన్మించినవారే కందుకూరి వీరేశలింగము, తిరుపతి వేంకటకవులు, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి ప్రభృతులు. మున్ముందు వీరేశలింగముపంతులుగారు కర్తవ్యమును గుర్తింపకపోయినను దేశమునఁ బ్రబలిన మానవోద్యమప్రభావమునకు లొంగుటచేత వివిధవిషయముల సాంఘికాభ్యుదయమునకుఁ బాటుపడిరి. శతావధానము నొనరించుచుఁ దిరుపతివేంకటకవులు దేశాటన మొనరించియాంధ్రప్రజానీకమునకుఁ దమ మృదుమధురపద్యరచనాపాటవమునఁ జక్కిలిగింతలుపెట్టి మేల్కొలిపిరి. దేశీయాభిమానమును, దానివలన దేశభాషాభిమానమును బ్రస్ఫుట మొనరించుటకుఁ బూనుకొనిన గురజాడ అప్పారావుగారు గేయరచన కుపక్రమించిరి. చాలకాలము తన పెరుఁగుదల నాఁపుకొనిన ప్రామాణికాంధ్రము వాడుకభాషనుండి తనను దూరము చేసికొనినది. శబ్దజ్ఞానము లేనినాఁటి యాంధ్రప్రజకు విషయము బోధింపవలయు ననినఁ బ్రామాణికాంధ్రము నిరుపయోగమని గురజాడ, గిడుగు, తలంచిరి. వాడుకభాషలో రచన ముపక్రమించిరి. ప్రామాణ్యమును గౌరవించువారి కది విడ్డూరముగఁ దోఁచినది. వాదోపవాదములు బయలుదేఱినవి. జనబాహుళ్యమునకు నియమము నతిక్రమించుటలోఁ గల యుత్సాహము నియమబద్ధ మగుటలో నుండదు. తి యంతయు గిడుగు, గురజాడలజాడ ననుసరించినది. రచనకు వాడుక

భాష నుపయోగించుట సముచిత మను నినాదము దశదిశల మాఱు
గినది, వాదములత్రోవ వాదము లున్నవి. గురజాడ గేయరచన
చినాఁడు. వాడుకభాష గేయరచన కనుకూలించు గుణము గలది.
జాడతోపాటు చాలమంది గేయరచన కుపక్రమించిరి.

మొదటినుండియు మనకు మార్గ, దేశి యనువాఙ్మయ సం
యము లున్నవి. కాని మార్గ మభివృద్ధి యైనట్లు దేశి కాలేదు.
కనేక కారణము లున్నవి. నన్నయాదులు వాడిన వృత్తములలో
కభాష యిముడదు. పొహళింపు కుదురదు. కనుక గురజాడ అప్పా
గారు దేశి (జానపద) వాఙ్మయమువైపు చూచిరి. సామాన్య ప్ర
కముపై దానిప్రభావ మధికముగ నుండుట గమనించిరి. తన రచ
నట్టి ప్రచారము వచ్చి ప్రజాబాహుళ్యమును చైతన్యవంత మొనరి
లయు నన్న భావము కలవాఁడగుటచేత గురజాడ గానయోగ్యము
దేశీఛందములను గ్రహించి గేయములు వ్రాసినాఁడు. తమకు స
గ్రాహ్యముగ నున్నందునఁ బ్రబంధములకంటె నీరచనలు తమకు
హితము లైనందునఁ బ్రజలలో నీరచనలయం దొక గురుభావ
డినది. ఇంతలో భావకవిత్వపువెల్లువ వచ్చినది. ఇది దేశీమార్గము
పోయినను రసభావపరిపుష్టమైన నవ్యమార్గ మగుట యతిత్వరిత
దేశమున వ్యాపించినది. ఈ వెల్లువలో గురజాడ కొంత కాల మ
మఱుఁగి యుండవలసినవాఁ డాయెను. భావకవిత్వపువెల్లువ యొక్క
ముతోనే యాఁగినది. అంత యతివాస్తవికత (సర్రియలిజం) బయలు
నది. దీనితత్త్వపరిశీలనము శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారు కొం
యున్నారు.[1] మన కా విషయమిటఁ బ్రసక్తముగాదు. విశేష మే మన
నీయతివాస్తవికరచనలు గూడ దేశీయమైన గేయములలోనే జరిగి
శ్రీరంగము శ్రీనివాసరావుగారీ రకపురచనకు మూలస్తంభము.

1 స్రవంతి, సం. 1.

యములు ప్రచారమున నుండుట కనవుగ వెనుక గురజాడ యేర్పఱి
మార్గమును బునరుద్ధరించిన రచయిత శ్రీ. శ్రీ. ఇతని యనుయా
లు దేశమునఁ జాలమంది గలరు. వీ రందఱకును నభ్యుదయకవు
ప్రజాకవు లని,యతివాస్తవికకవు లని పేర్లు. గేయకవు లనియుఁ గొంద
చున్నారు. నిజమునకు గేయములు వ్రాయుచున్నట్లా యా కవు
కరించుచున్నారు. వీరిలోఁ గొంద ఱతివాదులు. కొందఱు మిత
ులు. వారివాదము లెట్లున్నను వారు నేఁడు వ్రాయు గేయములు
లవఱకు మాత్రాఛందస్సంబంధు లైన రగడభేదములలో నున్నవి.
రా విషయము పేర్కొనవలసినందునఁ బ్రిస్తరించి చూపవలసివచ్చినది.
రగడలు పూర్వమునుండియుఁ గల ఛందములే. వీనియం దాద్యంత
సములు, యతి, మాత్రలు (లఘువులు) గణింపఁబడుట యాచారము.
మాణికభాష పనికిరా దని వాదించిన గురజాడ ప్రామాణికరచనల
ం దున్న ఛందోనియమములనుగూడ నుల్లంఘించెను. వాడుకనుండి
ర మైన ప్రామాణికభాష యెట్లు సర్వజనగ్రాహ్యము కాదో యట్లే
ా భాషయందలి ఛందోనియమములును గా వని యతిప్రాసాదికము
గురజాడ విడనాడినాఁడు. విప్లవదృష్టియే ప్రధానముగాఁ గలిగిన
శ్రీ. ప్రభృతులు గురజాడకును నా భావ మంటఁగట్టి, వానిమార్గ
నుసరించి క్రొత్తసృష్టి యనిరి. యతిప్రాసలనియమము సర్వత్ర గోచ
పకపోయినను మాత్రానియమము జానపదగేయములం దంతటను
ము. నేటిగేయరచయిత లందఱును బుద్ధిపూర్వకముగ మాత్రాని
మము పాటించుచున్నారో, లేక యొక లయ తప్పక యుండవలయు
నుకొనుటచేత మాత్రానియమము వీరిరచనలయం దేర్పడుచున్నదో
ప్పలేను గాని మొత్తముమీఁద విశృంఖలప్రవృత్తి గలిగి యిష్టము వ
్చినట్లు వ్రాయుదు మని చెప్పు నీ నేఁటి కాలపుగేయకర్తలలో
ాక నియమము స్పష్టముగా గోచరించుచున్నది. నేను గొన్ని గేయ

ములను బ్రిస్తరించి చూచితిని. రగడభేదములలో నున్నవి. ప్రవ
రచయిత రచనలను గొన్నింటిని మాత్రి ముట్టంకింతును.

ఏ దేశచరిత్రచూచినా - ఏమున్నది గర్వకారణం?
నరజాతిచరిత్ర సమస్తం - పరపీడన పరాయణత్వం.
నరజాతిచరిత్ర సమస్తం - పరస్పరాహరణోద్యోగం
నరజాతిచరిత్ర సమస్తం - రణరక్త ప్రవాహసిక్తం......[1]

ఇది శ్రీ. శ్రీ వ్రాసిన 'దేశచరిత్రలు' అను గేయములోని యుపక్రమణి
ఇది వృషభగతిరగడ. ప్రతి రెండు పాదములకును నాద్యంతప్రాసమ
ప్రతిరగడకును నుండవలయు నని లక్షణము. [2] వృషభగతిరగడలో 1
యక్షరము యతి. పాదమునకు 28 మాత్రలు. శ్రీ. శ్రీ. గేయము
మాత్రలు సరిపోవుచున్నవి. ఆదిప్రాస లేదు గాని యంత్యప్రాసయున్న
గేయ మం దంతటను నీ యంత్యప్రాస లేదు. మాత్రానియమము సర్వ
పాటింపఁబడినది. అనఁగా శ్రీ. శ్రీ. వ్రాసిన యీ గేయము యతిప్రా
ములు లేని వృషభగతిరగడ యనుట కాక యొక్కొక్క పాదము
రెండు పాదములుగాఁ బ్రస్తరించిన హరిణగతిరగడ యగును. ఇతని

పాపం, పుణ్యం, ప్రపంచమార్గం
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పూవుల్లారా
అయిదారేడుల పాపల్లారా[3]

అను 'శైశవగీతి' గేయము మధురగతిరగడ. యతిప్రాసలు లేవు. పా
మునకు 16 మాత్రలు. రెండు పాదములను గలిపి యొక పాదముగ
వ్రాసిన హరిణగతిరగడ యగును.

---

1 కల్పన. పుట 49.

2 పూర్వులును యీ లక్షణమును పూర్తిగ పాటించలేదు.

3 కల్పన. పుట 60.

మంచువంటిది గతం - మళ్ళీకనిపించదు
వెనక్కు చూడకు మరి - వెళ్ళి పోయిం`దెపుడో
నీలో కుసుమించిన - పూలను చిదిమేస్తూ
గతం వెళ్ళిపోయింది - స్మృతి గర్భంలోనికి[1]... ...

అను 'కాలరథం' గేయము ద్విరదగతిరగడ. ఆద్యంత్యప్రాసములు లేవు. మొదటి రెండుపాదములలో 11 వ వర్ణము యతి పాటింపఁబడినది. మూఁడు నాల్గు పాదములఁబ్రాసయతి వాడఁబడినది. ఇది లాక్షణిక సమ్మతము కాదు. పాదమునకు 20 మాత్రలు. 'ఆరుద్ర' వ్రాసిన 'ఎంచక్కనికల' అను గేయమునందలి

నిన్న మన తండ్రులు చాలా నిస్సహాయులు
వాళ్ళతండ్రులు అంతకన్నా అసహాయులు
వాళ్ళచుట్టూ తా మైళ్ళకొద్దీ బీళ్లు
ఎప్పుడో ఇంకిపోయిన వాళ్ళకన్నీళ్ళు [2]

అనునది ద్విరదగతిరగడలోనే ప్రారంభ మైనది. అంత్యప్రాస యున్నది. యతి లేదు. మాత్రానియమ మున్నది. మూఁడవ పాదమున నొక మాత్ర తగ్గినది,

అనిసెట్టి సుబ్బారావు వ్రాసిన

వచ్చాను వచ్చాను హ్యాససంతతివాణ్ణి!
వెళ్ళిపోయిన కోటికోట్ల జీవుల విడిచి
కుళ్ళిపోయే నేటి కోట్లజీవులకొఱకు
పొర్లివచ్చే కోటి కోట్ల జీవులకొఱకు[3]

1. కల్పన. పుట 61.
2. కల్పన పుట 281.
3. కల్పన పుట 93.

అను 'వ్యాససంతతి వాణ్ణి' గేయము యతిప్రాసములపొంతఁబోని ద్విరద
గతిరగడ.

'బైరాగి' వ్రాసిన 'నూతిలోని గొంతుకలు' అను గేయమునందలి

ప్రతిమనిషీ ఒకగదిలో - చెదపురుగులు ప్రతిమదిలో
ప్రతిమనిషీ ఒకనదిలో - సుడిగుండం ప్రతియెదలో
ప్రతిమనిషీ ఒకచెరలో - ఉరికంబం ప్రతిమదిలో
ప్రతిమనిషీ ఒకమరలో - మరమేకులు ప్రతిహృదిలో[1] ...

ఈ భాగమంతయుఁ దురగవల్గనరగడయే. ఆద్యంతములయందుఁ బ్రాస
పాటింపఁబడినది. యతి 13 వ వర్ణము. ఈగేయమున లేదు. పాదము
నకు 24 మాత్రలు.

పిలకా గణపతిశాస్త్రి వ్రాసిన 'మాదాకబళం'

ఘోరని గాలిదుమారము లెగసెఁ
భోరని ధారావర్షము కురిసెఁ
చీకటిలో ఎవరో ఆనీడలు
ఆకలితో ఏవేవో ఘోషలు.[2]

అను గేయము యతి లేని మధురగతిరగడ. ప్రాస మున్నది.

బాలాంత్రపు రజనీకాంతరావు వ్రాసిన 'మాధురులు'

ఊరకే మాధురులు - ఊరిపోతున్నాయి
ఆవైపు ఈవైపు - అని కాదు అలముకొను
అందమే వెలుఁగైన - అన్నివైపులగూడ
అంధకారప్రభలు - ముందువైపులగూడ.[3]

అను నీ గేయము ద్విరదగతిరగడ. మొదటి మూఁడు పాదములందున
యతి యున్నది. ప్రాసనియమము లేదు.

దాశరథి వ్రాసిన 'రక్తారుణవైజయంతి'

---

1 కల్పన పుట 239.

2 కల్పన పుట 297

3 శతపత్రసుందరి పుట 20.

అర్థరాత్రి అడుగుజాడ లగుపించని అరణ్యాన
నల్లరంగు పూసుకున్న కళ్లులేని గాడుపులో
చెవులు చిటిలి చిల్లులుపడు నిశ్శబ్దనినాదములో
పిశాచాలు విజృంభిగు పర్వతాలలోయలలో[1] ......

అను గేయము యతిప్రాసముల నియమము లేని తురగవల్గనరగడ. పాదమునకు 24 మాత్రలనిలయము.

సి. నారాయణరెడ్డి వ్రాసిన 'తరంగాలు'

ప్రాచీదిశాకుడ్యభాగాల నెగఁబ్రాకి
రోచిర్లతలు తొంగిచూచినవి, పూచినవి.
కొమ్మలై పెనవేసుకొన్న యువదంపతుల
గాఢోపగూహనగ్రంథులు సడలునేమొ[2] ... ...

అను గేయము ద్విరదగతిరగడ. ప్రాసనియమములేదు. 1,3,4 పాదములందు యతి నియమ మున్నది. 2 వ పాదమునఁ బ్రాసయతి గలదు. పాదమునకు 20 మాత్రలు. ఇతనిదే మఱొక గేయము 'అంతశ్చిత్రాలు'.

చీకటిపెదవులు నాలోపల - జీవన వేణువు పూరించెను
కాంతికరమ్ములు నాకన్నుల - గాఢతమోభారం దించెను
హైమంతనిశీథం నాలో - అంగారం రేకెత్తించెను
ఆషాఢపయోదం నాలో - మోహావిరహం పొరలించెను[3] ...

ఇది వృషభగతిరగడ. అంత్యప్రాసము పాటింపఁ బడినది. 1,2,3 పాదములలో యతి నియమ మున్నది. నాల్గవపాదమునఁ బ్రాసయతి కూర్పఁబడినది: ఇందలి యొక్కొక్క పాదమును రెండుపాదములు చేసినచో హరిణగతిరగడ యగును. ముద్రణమున హరిణగతివలెనే యున్నది. యతిప్రాసలనియమము కుదురదు. కనుక వృషభగతి యని

1. కల్పన పుట. 163
2. స్రవంతి. సం॥ సం. 3
3. ఆంధ్ర (వార) పత్రిక, 12-1-1954.

వ్రాసిచూపించినాను. ఇంకను జూపవచ్చును. ఇట్లు నేటి గేయ లన్నింటిని బ్రస్తరించుటకుఁ బ్రారంభించినచో నిది వ్యాసము కాక ణగ్రంథ మగును. ఆ గ్రంథరచనావశ్యకతయు వచ్చును. పైన బ్రస్తరించి చూపిన వన్నియు, రగడభేదములే. నేటి గేయరచ లందఱును రగడభేదములనే వాడుటలేదు. ద్విపదభేదములు - అక భేదములు కూడ విరివిగా వాడఁబడుచున్నవి. నీతినియమములు లేక నిచ్చవచ్చినచోటఁ బాదము నాఁపి వరుసగా క్రిందికి వ్రాసికొను రచనలే గేయము లనుకొనువారికి, ఈ గేయములందును నొక నియ మున్న దని చూపుటకే పైన జెపిన ప్రస్తారము. నీతినియమము లే వను వారివాదమును నిర్హేతుకము కాదు. పద్యములు వ్రా తమకుఁ జేత కా దనియు, గేయములుమాత్రమే వ్రాయఁగల మని గనుకఁ దాము గేయకవితలరచయితల మనియు నెలుగెత్తి ప వారు దేశమున నేఁడు కలరు. ఏదో యొక లయ యుండవలయు కొని గేయము వ్రాయుచుఁ బాదవిభజన చేయుటలో మాత్రాని మెఱుఁగని యువకులు చాలమంది గలరు. ప్రముఖరచయితల గే ములు, పూర్వబంధముల (వృత్తములను) నిరసించుటయే యువక నేర్పినవిగాని తమలోని నియమవిశేషములను వారి కెఱుకపఱచ వా రట్టినియమము లుండు నని గ్రహించుటయులేదు. ఏది న్నను నేఁడు గేయరచయిత కాని యక్షరాస్యుఁడు లేఁ డనుటలో శయోక్తి యున్నను స్వభావోక్తి కాకపోదు.

పద్యములు వ్రాసిన ప్రతివాఁడును వెనుకఁ గవియైనట్లు గే వ్రాసినప్రతివాఁడును నేఁడు కవి యనఁబడుచున్నాఁడు. పద్యము వ్రా ప్రతివాఁడును నెట్లు కవికాఁడో, అట్లే గేయము వ్రాసిన ప్రతివాఁ కవి గాఁడు. కవిత్వము వ్రాసినవాఁడుమాత్రమే కవి. గేయకవిత నకును బద్యకవిత్వమునకును నన్నయాదులకాలమునుండి కల భే

ముందే వివరించితిని. గేయ మనునది గానాంశమునుమాత్రము తనలోఁ నిముడ్చుకొనిన దనిగూడ వ్రాసితిని. దాని ప్రయోజనము హృదయము నార్ద్రమొనరించుటయే గాని బుద్ధివికసనమునకుఁ దోడ్పడుటగా దని నుడివితిని. జానపద గేయములను హృదయముతోఁ బరిశీలించినపుడు నాకుఁ దోఁచిన భావము లివ్వి. కొందఱు జానపద వాఙ్మయపరిశోధకులు "ప్రబంధాలలో నూటికి తొంభదింటిలో కంటె హరిహరీనారాయణ పదాలలో మేలైన కవిత్వము కనపడుతుంది" అను నభిప్రాయము కలిగియున్నారు.[1] ఇది యత్యుక్తి. మఱికొందఱు జానపద గేయపరిశోధకులు "ఈరకం (హరిహరీనారాయణ) పదాలలో స్వకపోలకల్పితాలించుమించుగా సున్న. ఇవన్ని ఇతరరచనలను చూచి రచించినవే" అను భావమునుగలిగియున్నారు.[2] కల్పన యనఁగా భావయిత్రి. కవిత్వమున కా శక్తిప్రధానము. అది లేనివాఁడు కవి కాఁడు. ఆ రచన కవిత్వము గాదు. కనుకనే జానపద గేయములందుఁ గవిత్వాంశము పూజ్య మనియు, గానాంశము ముఖ్య మనియు నేను వ్రాయుట. మేధాగత మైన కాల్పనికజగత్తున విహరించుటకు సామాన్యమానవునకు యోగ్యత లేదు. ఆ యోగ్యత నాతఁడు సంపాదించుకొనవలయును. సంపాదించుకొనలేని వారికిని హృదయమున్నది. కనుకను, దాని కాస్వాదన మనునది గుణ మగుటను క్లిష్టములును, ఉన్నతములును, కాని భావప్రపంచన మనివార్యమైనది. దానిస్వరూపస్వభావములే పదము, తదంతర్గతమైన గానయోగ్యత. వెరసి గేయము. మహోన్నతభావవ్యక్తీకరణమం దుండకపోవుటవలననే జనబాహుళ్యమున వానికిఁ బ్రచారము. జానపదుల కది యొక విలాసక్రీడయే గాని మ ఱొండు గాదు. ఆంధ్రదేశమున 19 వ శతాబ్ద ముత్తరార్ధమునఁ బ్రభవించి జాతిని పునరు

1 కిన్నెర జనవరి 1955 పుట 95

2 కిన్నెర జనవరి 1954 పుట 100

జీవింపఁజేయు భారము వహించిన తిరుపతి వేంకటకవులు,
మొదలైనవారు ప్రజాబాహుళ్య మందుకొని యాస్వాదించి,
దింపఁగలిగిన భావములనే వ్యక్తీకరించిరి. అందులకుఁ దిరుపతి
కవులు శతావధానము లాధారముగాఁ గొనిరి. దైనంది నోప
మున నున్న శబ్దములనే గ్రహించి చక్కఁగా మలఁచి పరిచితపు
లైన వృత్తచ్ఛందములనే గ్రహించి యాశువుగాఁ జెప్పుటకుఁ
భించుటతో జనసామాన్యమున కొక యుత్సాహము, నభిని
నేర్పడినవి. ఆంధ్రభాషయందును, గవితారీతులయందును జన
యభిమానము రేకెత్తినది. ఈ యభిమానము, పండితులలోఁ ప్ర
ప్రామాణిక వ్యావహారిక భాషాభేదములవలనఁ బుట్టిన గూర్చి
గాదు. సులభసాధ్య మైన వ్యావహారికమునకే జనత యంగీక
చూపినది. అది సహజము. భాషతో పాటు ఛందోనియమవ
వ్యావహారికమునకు దించినవాఁడు గురజాడ. ఇట వ్యావహారిక మ
దేశి యని. గురజాడ తన గేయములు ప్రజాబాహుళ్యమున
నమ్మినవాఁ డగుటచేత వాడుకపదములనే వాడినాఁడు. కనుకనే మ
న్నతము లైన భావసముదాయముతోఁ గాల్పనికజగత్తును గుర
సృష్టింపలేకపోయినాఁడు. తాను వ్రాసిన గేయములు ప్రజలకు జీ
కావలయు ననుకొనినాఁడు. కాని గురజాడ, ప్రజలకు వాఙ్మయపరి
చయేర్పడవలయు నని యనుకొనలేదు. ఆకాలమున నిట్లనుకొనర
తల్లి యేమి చేయును? బిడ్డలకుఁ జిన్నతనమున జీర్ణ మగు పదా
లనే పెట్టును. జీర్ణకోశ మభివృద్ధి యైనతరువాత బలము చేకు
పదార్థములను బెట్టును. భాషావాఙ్మయవిషయమున పసపలు
వలె నున్న నాఁటి ప్రజలకుఁ దిరుపతివేంకటకవులు, గురజాడ త
వంటివారు. కాని వారికృషి యాంధ్రప్రజలకు భాషావాఙ్మయ
కోశము వృద్ధిచేయుటతోడనే ముగిసినది. వారు పుట్టిని గూర్

యిరి. శ్రీముద్దుకృష్ణమాటలలో వీరు వైతాళికులు. వైతాళికుల యే వారుచేసిరి. తరువాతఁ బుష్టిని గూర్చి, మార్గదర్శి కావలసిన జ్మయధురంధరుఁ డైన మహాపురుషునియావిర్భావ మనివార్యము. కఁడే శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. కారణజన్ముఁ డైన యతని ద్వార ము. అది యవిచ్ఛిన్నము.

కాలప్రభావ మేమో ప్రపంచ మంతయుఁ జైతన్యపూర్ణ మైనది. చైతన్యము సంఘర్షణాత్మకము. ప్రపంచకమందలి ప్రతి ప్రాంతమును గిలిన దానిని దనదిగాఁ జేసికొనుయత్నమున కుపక్రమణము చేసినది. యుచున్నది. ఆధునికవిజ్ఞానము, శాస్త్రాభివృద్ధి దానికి దోహదకారి మైనది. అగుచున్నది. సంఘర్షణాత్మక మైన చైతన్యము విప్లవ మను పేరు గైకొనినది. అన్ని రంగములయందును దానివిశ్వరూపసందర్శన సుప్రధృష్యము. ఆ విప్లవదృష్టిని భారతావనియు, నాంధ్ర దేశమును నల వఱచుకొనినవి. వివిధరంగములఁ బ్రతిఫలించిన యాదృష్టికి వాఙ్మయ రంగ మపవాదు కాదు. కాలేదు. ఆ దృష్టికి నియమోల్లంఘన మాత్మ. స్వేచ్ఛ ప్రాణము. ప్రపంచమున వీనిప్రచారము నాంగ్ల భాషాముఖమున గ్రహించిన యాంధ్ర మేధావు లా యుద్యమము నిట లేవఁదీసిరి. మిగిలిన రంగములం దేకీభావము కుదిరినను భాషావాఙ్మయరంగముల నాంధ్రుల కేకత్వము కుదురలేదు. భాషయే యిందుకు హేతువు. అన్ని దేశకాల ప్రభావములను దమలో నిముడ్చుకొనిన వారిలోఁ గొందఱు తిరుపతి వేంకటకవుల మార్గమున ననుగమించిరి. కొందఱు గురుజాడ మార్గము ననుసరించిరి. గురుజాడలోనే భావయందును, ఛందమునందును సంప్రదాయవ్యతిక్రమణ మున్నది. అట్లు వ్యతిక్రమించుటలో గురజాడ వారి భావము వేఱయినను నీరంగమునను విప్లవము రావలయు నను వారికి గురజాడ విప్లవకవిగాఁ గనిపించినాఁడు. అతని మార్గ మనుసరించవలసిన తమకు నతనికి మహాకవిపట్టముగట్టుట అనివార్య మైనది. గురజాడ మేలు

కొలుపు పాటల పద్ధతిని గవిత వ్రాయుట కతని యనుయాయు
లించిరి. కవిత యనఁగానె వ్యావహారికశబ్దజాల మశక్తమై ప్ర
నొదిగి తీరవలయును. ఛంద మేదైనను నంత బాధ లేదు గాని
నుగుణ మైన శబ్దప్రయోగము కవితకు ముఖ్యము. కనుకనే గు
భాషాప్రయోగమునకును దరువాతివారి భాషాప్రయోగమునకుఁ
కుదురలేదు. మహాకవిత్వము వ్రాయు తలంపు లేనివాఁ డగుటచే,
బాహుళ్యమునఁ బ్రచారము మేలుకొలుపు నాశించినవాఁ డగుట
గురజాడ

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్'

అని వ్రాసినాఁడు. ఆ మార్గమున నున్నతభావవ్యక్తీకరణమున క
లించిన శ్రీ శ్రీరంగము శ్రీనివాసరావు

కవితా! ఓ కవితా!
నా యువకాశల నవపేశల సుమగీతావరణంలో......
నీ ప్రాబల్యంలో
చిరదీక్షా శిక్షా తపస్సమీక్షణలో
నిశ్చల సమాధిలో.........
నేనే యే చిత్రవిచిత్రశ్యామంత
రోచిర్నివహం చూశానో.........
అందీ అందక పోయే

1. వైతాళికులు. పుట. 2.

నీ చేలాంచలముల విసరుల
కొనగాలులతో నిర్మించిన
నా నుడి నీ గుడిగా
నా గీతం నైవేద్యంగా, హృద్యంగా
అర్పిస్తానో
నా విసరిన రసవిస్మయర
కుసుమ పరాగం

ని వ్రాయవలసి వచ్చినది. గురజాడవలె వాడుకశబ్ద ప్రయోగము
. శ్రీ. చేసినాఁడని యెవరును ననరు. ఇంత సంస్కృత శబ్దభూయిష్
మైన వాడుక భాష లేదు. కారణము వాడుకలో విశిష్టమైన భావవ్యక్తీకరణ
మున కగత్యము లేదు. దేశమును ప్రేమించు మని చెప్పుట హిత ముపదే
ించుటే. అందు విశేషము లేదు. కనుక వాడుకమాట సరిపోయినది.
క్రాంతదర్శిత్వమున కవితాసరస్వతీమూర్తిని గని అందీయందనట్లుగా
నున్న యామె విసరుచేలాంచలములనుండి వెడలిన కొనగాలులు తన్నుచే
రఁగా వానిని గ్రహించి నుడికారముగా మార్చుకొని, ఆ నుడికారపు
గుడిలో ఆమెను ప్రతిష్ఠించి, తన గేయములను నైవేద్యమొనఁగ సంక
ల్పించిన శ్రీ. శ్రీ. భావము జనసామాన్యమైనది గాదు, అట్టి భావమును
వ్యక్తీకరించుటకు జనసామాన్యోపయుక్తములైన శబ్దము లశక్తములు.
కనుకనే శ్రీ. శ్రీ. గ్రహించిన శబ్దసామగ్రి గురజాడకంటె భిన్నము. శ్రీ. శ్రీ
గేయరచన కుపక్రమించుటతో నీవాఙ్మయమున నొకగొప్పమార్పు
వచ్చినది. జానపదులలో గానాంశ మధికముగ సామాన్యభావములు
గలిగి పుట్టుచు గిట్టుచునున్న పదములు, సంస్కరింపఁబడి ద్విపదలుగా,
సోమనాథాదులచేత గ్రంథస్థములై, రగడలుగా, శ్రీనాథాదులచేత మార్గ
కవిత కెక్కి, కీర్తనలుగాఁ తాళ్ళపాకవారిచేతఁ గేవలము సంగీతమున

కల్పన. పుట. 17.

కుపయోగింపఁబడి, క్షేత్రయ్యచేత నాట్యమునఁ బ్రయుక్తమ
నిద్రాణమైనజాతికి మేలుకొలుపుపాటలుగా గురజాడచేత వాడ
శ్రీ శ్రీ చేతిలో సంగీతమును ద్రోసిరా జనఁగల కవిత్వాంశచేత వ
లములైనవి. పదములు గేయములగుటవలన వెనుకటి వన్నియు
గేయములుగాను, శ్రీ శ్రీనుండి సాహిత్యగేయములుగాను మ
గేయవాఙ్మయమును విభజించుకొనవలయును. నేఁడు ప్రచార
నున్న గేయకవిత యనువ్యపదేశము నంగీకరించి కవితావిమర్శ
నకుఁ బూనుకొనవలయును. నేటి గేయకవులకు ప్రధానాచార
శ్రీ. శ్రీ. ఈ గేయరచయితలు మాత్రాఛందములైన రగ
వాడుచున్నారని వెనుక నిరూపించితిని. ఆధునికులైన కన్నడ కవు
రగడలనే వాడుచున్నట్లు తద్భాషావేత్తలు చెప్పుచున్నారు. దే
దములను ఆధునికాంధ్రకవులు వాడుట సంతోషదాయకమే
శ్రీ.శ్రీ. అనుయాయులలోఁ జాలమందికి భావవ్యక్తీకరణకుఁ దగిన
భాషాపాండిత్యము లేకపోవుట నిసర్గలోపము. సంస్కృతమ
ఆంధ్రముతో నాంగ్లమిముడదు. ఐనను, నేఁటి గేయకవులు
వఱకు విప్లవదృష్టి కలవారగుటచేత, ఆంధ్ర కవితలో ఆంగ్లశ
మును విరివిగా వాడుచున్నారు. శ్రీ. శ్రీ. కున్న భాషా పాండి
వారికి లేకపోవుటయే యందులకు హేతువు. దీనికి హేతువు వెనుక
లేకుండుటయే. భావమునకుఁ దగిన భాష లేనపుడు కవిత రసవ
గాదు. ఈ యవస్థ నేఁటి గేయములందున్నది. ఇట్లనుటచేత గేయ
లందఱును పాండిత్యము లేనివారని భావముకాదు. స్ఫుటమైన
పాండిత్యము కలిగి శబ్దశక్తిని గుర్తించి ప్రయోగించువారు
వారు కవులుగా నిలువఁగలరు. వారి కవితా విమర్శన మిట స
మగుట వదలుచున్నాను.

వాఙ్మయమునకును జనసామాన్యమునకు నవినాభావ సంబంధ మున్నదను నంశము విమర్శకు లంగీకరించినదే. జనసామాన్యమునుండి ధీశక్తిచేత తమ్ముఁదాము పృథక్కరించుకొనిన మేధావుల చిత్ర విచిత్రములైన సృష్టిభేదములలో వాఙ్మయమొకటి. ఆనందమును, బుద్ధి వికాసము దీని ప్రయోజనములని వెనుక వ్రాసితిని. మానవాళికిఁ గావలసినవివి యేయని నా యభిప్రాయము. ఇది కూడు గుడ్డలను విస్మరించినదిగాదు. ఆనందము నిమిత్తముగఁ జేసికొని యుద్భవించినదే (జానపద) గేయము. రెండింటిని నిముడ్చుకొనిన మార్గకవిత యను భూతికిఁ దెచ్చు నానందము గేయము తెచ్చుదానికంటె నధికమగుట రసానందమను పేరు గైకొనినది. తద్రసానందమును గేయ కవిత యందును ననుభూతము చేయుటకు మొదట శ్రీ. శ్రీ. యత్నించినాఁడు. కొంతవఱకు కృతకృత్యుఁడైనాఁడు. దేశమునఁ బ్రబలిన యస్వస్థతయను వాతావరణ ప్రభావమున కీర్తిఁడు లొంగక తప్పలేదు. అంత శక్తి గలిగినవాఁడే శిరమువంచినపు డాతనియనుయాయులెంత ? అందువలన గేయము సనాతనమైన తన సంగీతాంశమును, అధునాతనమైన కవిత్వాంశమును గోల్పోయి నిర్జీవమైనది. కాని యందలి కవిత్వాంశమును బోధిచేసికొనువారు కొందఱుండుటచేత గేయమను పేరు నిలిచియున్నది. ఆ రచయితలైనను నా గేయ వైశిష్ట్యమును నిరూపించక తమదారిన తాము వ్రాసికొనిపోవుచున్నందునను, భాషా పాండిత్యములతో నిమిత్తము లేదను వాదము ప్రబలియుండుటచేతను, వ్రాయనేర్చిన ప్రతి వారును గేయ రచయితలగుట కవకాశము కలిగినది. ఇది హర్షింపఁ దగినదే కావచ్చును. కాని వారికి వాఙ్మయపు విలువలుకాని, కవితా ప్రాశస్త్యముగాని, రచనా నైపుణ్యముగాని, అవగతము కాకుండుట చింతింపఁదగినదే యగుచున్నది. పైఁగా, తాము ప్రజాకవులమనియు, గేయకవులమనియు, విప్లవకవులమనియుఁ జెప్పుకొనుట చూడ వారికి

విషయపరిశీలనశక్తిగాని, వస్తుసాక్షాత్కారముగాని పూ
లనవలసివచ్చుచున్నది. ఉత్తమ తరగతికిఁ జెందిన గేయకవులు క
అందుటచేత గేయవాఙ్మయమునకు శుభావహమైన భవిష్యత్తు క
భావించుచున్నాను. స్వేచ్ఛాప్రవృత్తి యవధులను దాటియుండుట
నొకఁ డుత్తమతరగతికిఁ జెందిన కవియని యంగీకరించుటగాని,
రించుటగాని నేఁటి రచయితలలో లేదు. అనుసరించకపోవుట గు
కదా యనిన నవునని సమాధానము. కాని తనకాళ్ళమీఁదఁ
నిలుచుశక్తి నార్జించుకొనువఱకు మాత్ర యవసరమే యగునుగ
కానిచోఁ జతన మనివార్యమగును. అట్లనుసరించుటకును దగిన
హస్తుఁడై మార్గదర్శియైన, గేయకవియు లేఁడు. కనుక నీ వ్యాస
వెనుక నే నుదాహరించిన శ్రీ పింగళివారి వాక్యార్థము నేఁటి గేయ
యితలపట్ల వర్తించుట కవకాశమెక్కువగా నున్నదని నా యూహ

గేయము — దాని పుట్టుక, ప్రయోజనము, అభి
పరిణామము, మొదలైన యంశములను స్థూలదృష్టిని బరిశీలించి ద
త్రిముగ సూచించితిని. గ్రంథము వ్రాయుటకుఁ దగిన విషయ క
సూక్ష్మ పరిశీలనమున నిరూపింపవలసిన విషయము లనేకము లున
కనుకనే గ్రంథమంత యవసరమనుట. వర్తమాన గేయకవితా
ర్శన మింకొక వ్యాసమున వ్రాయుదును. రసానందప్రతిపాదక
వస్తువుయొక్క గుణగణముల యాథార్థ్యమును సౌహార్ద్రియము
బరామర్శించి నెఱపు తగవరితనమే విమర్శన మగుట నది వ
నీయము. భవతు—

సీతాకోకచిలుక.

శ్రీ భమిడి సత్యనారాయణశర్మ.

వర్షపుఁగల్మి, వన్యము, న - వాంకుర కోమల పల్లవంబులన్.
హర్షముతో లతాంతముల - నల్లఁడివేళల, మిత్తివై, కటా!
కర్షకు లెల్లఁ దిట్ట నటు - కంబళిపుర్వుగఁ బీడవెట్టి, యు
త్కర్షముతోడ నేఁ డెగురఁ - దజ్ఞులు నిన్నుఁగ నాదరింతురే!॥

చిక్కనిరంగు రెక్కలకుఁ - జిక్కె నటంచును మూఢకీటమా!
నిక్కుచుఁ బువ్వుపువ్వునకు-నీటుగఁ బోకుము, నిన్ను జూచినన్
ఫక్కున నవ్వి యవ్వి, తమ-పచ్చనియాకుల మున్నుదిన్నయా
ముక్కును గుర్తువట్టి యల - ముష్కరికంబళి వంచు నాడరే?॥

పువ్వుల మోసగింప నటు - పూర్వపుఁదుచ్ఛకళేబరంబు, దా
దవ్వుల డుల్చి, రెక్కలను - దాల్చుచుఁ జక్కఁగ వచ్చినంతనే
మవ్వపుఁదేనియల్ గుసుమ-మంజరు లిచ్చునె? రూపు మాఱినన్
నొవ్వఁగ రేకులం దినెడి - నో రెట డాఁగును? కీటకాధమా!॥

తగుదు నటంచు మాటికిని - దబ్బరకీటమ! తివ్వతివ్వనన్
ఎగురుచు నీవు పుష్పముల - కేఁగినయంతనె నేమి లాభమా
సొగసగు మాధవీమధుర - సూక్ష్మసుసారము లేర్పఱింతువే?
జగతి మధువ్రతంబువలె - సౌరభవైభవ మెవ్వఁ డొందెడున్?॥

పురువుగఁ బుట్టినైనఁ దన - పూర్వతపఃపరిపాకయుక్తి న
గ్గురువులఁ జేరి, విశ్వ నతి - దుస్సహవేదనఁ జెంది నేర్పుచుం
బర గెడిబంభరంబుగతిఁ - బద్మమరందము గ్రోలలే కిఁకన్
పరువునఁ బోయి దాని సుకు-మారదళంబులఁ ద్రుంతువంతెగా!॥

సీ తా శో క చి లు క

నల్లఁగ నున్న నేమొకో! వ - నాంతరసీమల కెంత దూరమె
చల్లఁగ నేఁగి, దివ్యసుమ - సారములెల్ల నెఱింగి, జాణవై
యుల్లము కందకుండఁ గడు - నూర్జితమందరనాద మొప్పఁ
వల్లరి చింతకుండ, రతి - వల్లభుకీర్తిని, దమ్మి మధ్యఁ జి
పిల్లెడు తేనెఁ దెచ్చి, తగు - పెద్దల కీయఁగ షట్పదాళికే
చెల్లెనుగాని, నీ కటుల - జెల్లునె? రంగుల నెన్ని మార్చిన

పండితుఁ డీతఁ డంచు, నిను - బామరు లన్నను సంద్రుఁగాక
కుండిన హేయరూప మటు - లొక్కొకవేళ విచిత్రవిస్ఫుర
న్మండిత మైననేమి? యది-మాయ యటంచు జగం బెఱుంగు
మొండి మొగంబునోరు వటు-మూసిన డాఁగునె? కంబళోద్భవ

రూపుపసందుఁ జూడ నపు-రూపము! నిక్కడితెక్కలందమె
బాపురె! దీనిజన్మ కడు - భాగ్య మటంచును నజ్ఞు లెంచిన
చూపులసోయగంబు, భువి - సొంపగు బుద్ధిని దెచ్చియిచ్చు
తీఁపగు పుప్పొడు లెఱుఁగ-ద్రిమ్మరుచుందువు పువ్వుపువ్వున

తుమ్మెదవట్టె చూచి, తమ - తోరపుఁ దేనియ లీయ, నెంత రా
కమ్మని తావులం బిలిచి - కౌఁగిళు లిచ్చుచు నెల్లతమ్ములు
సమ్మద మొంది సత్కృతులఁ-జక్కఁగఁ జేతురు; నిన్ను గాంచి
మెమ్మెయి గారవింతురో? తమ - కెగ్గు దలంచెడి దుష్టకీటము

నిమిషము నీదుజన్మ మతి - నీచపుఁబువ్వుల నైనఁ జేరఁగాఁ
దమకము చెందెఁ దీ వకట! తాదృశదైన్యభవమ్ము వీడియు
విమతివెగాని, యెందునవి - వేకముశూన్యము దివ్యసుంజక
సుమనసులందుఁ జేరి గుణ-శోభను గాంచని యుందమెందుకో

•రూపముఁ జూచినంతటనె-రూఢిగ నా మహిమంబు దెల్పు నం
చా పగిదిన్ వచించు నిగ - మాదులఁగూడను ద్రోసిరా జనన్
చీపురుపోలు నీ మొగము - చిక్కని మీసము చాటుసేసెనో!
వాపిరికీటకంబ! గుణ వైభవ మంతయుఁ జేష్ట చాటదే?॥

సీతవుగావు చూడ, నటు - చిత్రపుఁగోకయుఁ గావు నీవు; నీ
మూతిని జూడఁ జిక్కవలె - ముద్దులు గుల్కదు; నీమరంగులన్
నాతులు గాంచి, సీత కల-నాఁ డనసూయ యొసంగినట్టి యా
నూతన మైన కోకవలె - నున్నగ, నున్నను నిన్ను బోల్చిరో॥

తెక్కలఁ దాల్చునీ పటుల - తీవ్రన నిట్టటుఁ బాఱినంతనే
చక్కని చిల్కవౌదువొకో!-సారెకు ముద్దుగఁ బల్క నాల్క నీ
కెక్కడిదమ్మ? కీరముల - నెంతయు నింతులు జేరఁబిల్తురో!
చుక్కలకీటకంబ! నిను - సోకినయంతనె తెక్క లూడెడిన్!॥

తిట్టితి నే నటంచు, నలు - దిక్కులఁ ద్రిమ్మర నేమి లాభమా?
పుట్టుకపూర్వముం దలఁచి - బుద్ధిని జక్కఁగ దిద్దుకొమ్ము; నీ
పట్టివిశాలభావమున - న య్యళిరీతి మెలంగకున్నచో
పట్టివి దేహసంపదలు వమ్మని నమ్మము, రూపురేఖలన్!

• రూప మేవాస్మిన్ మహిమానం "వ్యాచష్టే" అనిశ్రుతి.

శ్రీ మద్రామాయణము-మానవత్వప్రతిష్ఠ

శ్రీ భమిడి సత్యనారాయణశర్మ.

శ్రీరామచంద్రునిపాత్రనుగూర్చి యీ వ్యాసమునందు విమ
నము ప్రారంభించెద నని గతవ్యాసమునందుఁ జెప్పియుంటిని. కా
యందులకు ముందుగ శ్రీరామచరిత్రనుమాత్రమే వాల్మీకి రచింప స
కట్టుటకును నిక్ష్వాకు, రఘు, మాంధాతాదిమహాపురుషులచరిత్రమ
నం దే పాటియుఁ జేర్కొనకపోవుటకును గారణ మేమి యని
నొక్క-శ్రీరామోదంతమునుమాత్రమే యతివిపులముగ,నతిసూక్ష్మము
రచించుటకును గారణ మేమి యని కొంత ప్రస్తావించు టావశ్యక మ
యెంచి యా, యా, కారణములను యథాశక్తిగ నింకఁ గొంత
రింపఁదలంచితిని. అందులకుఁ దొలుదొల్త మన మాలోచింపవల
విషయము వాల్మీకి యెట్టివాఁడు ? అతనికి శ్రీరామచారిత్రము
రచించుటకుఁ గుతూహల మేల కలిగెను? కావ్యప్రసక్తి తొలుత నా
యం దె ట్లావిర్భవించెను ! ఈ విషయములనుగూర్చి సమగ్రము
గాకున్న నా నేర్చినకొలందియైన శ్రీమద్రామాయణమునం
సూచింపఁబడిన యాధారలేశములం గైకొని సోపపత్తికముగ నిచ్చ
నుదాహరింపఁగడంగుట యప్రస్తుతము కాదు. ఆ రీతిగఁ గ
గూర్చి నాతఁ డే పరిస్థితులలోఁ దన కావ్యమును రచింప సమకట్ట
యా పరిస్థితులనుగూర్చియు ముందుగఁ గొంత మన మెఱింగినంగ
యాతనికృతియందు వచ్చు వివిధపాత్రములను బూర్తిగఁ గాకు
గొంతవఱకైన మనము సమన్వయము సేసికొనఁజాలము. కవి యెద్ది
నొక మహత్తరాశయముతోఁ దన హృదయమునందుఁ గలిగిన యె
యపూర్వసంచలనమును గావ్యరూపమున నావిష్కరింపఁ జేసి చిత్రవి
వాఙ్మయముచేఁ దన సమకాలికమానవహృదయముల నాకర్షిం

టయగాక తన యప్రతిహతశబ్దసామర్థ్యముచేఁ దన కృతి కమరత్వము గూడ సాధింపఁగలఁడు! శబ్దమున కెంతటి శక్తి కలదో పాశ్చాత్య మనస్తత్త్వశాస్త్రజ్ఞులలోఁ బ్రముఖుఁ డగు "Sigmund Freud" అను మహాశయుఁ డిటులఁ దెలుపుచున్నాఁడు:—

"Words and magic were in the beginning one and the samething, and even to-day words retain much of their magical power. By words one of us can give to another the greatest happiness or bring about utter despair ; by words the teacher imparts knowledge to the student; by words the orator sweeps his audience with him and determines its judgments and decisions. Words call forth emotions and are universally the means by which we influence our fellows''.

కావున శ్రీమద్రామాయణమువంటి యొక విలక్షణశబ్దమహార్ణవమును సృజింపనెంచిన వాల్మీకి యెట్టివాఁడు? అతని కట్టి యప్రాకృతశబ్దశక్తి యెచ్చటనుండి వచ్చినది? అతఁడు చిత్రించిన పాత్రపోషణములో నవ్యాహతచలనశక్తి నేఁటికిఁగూడ మన కన్నులయెదుటఁ దాండవించి యాయా పాత్రలరసానుభూతియందు మనలనుగూడ ద్రవింపఁజేయునట్టి యాకర్షణశక్తి యెచ్చటనుండి యా కవికి వచ్చెను? ఈ విషయములను గొంత మన మాలోచింపవలసిన యగత్యము కలదు.

వాల్మీకిమహర్షినిగూర్చి వ్యాసాచార్యుఁ డీ తీరునఁ దన శ్రీమద్భాగవతమునందుఁ బేర్కొనియున్నాఁడు:-

శ్లో. "చర్షణీ వరుణ స్యాసీ ద్యస్యాం జాతో భృగుః పునః
వాల్మీకి శ్చ మహాయోగీ వల్మీకా దభవ త్కిల."

కావున వాల్మీకి తొలుత దేవక్షత్రియుఁ డైన వరుణునికుమారుఁడై ప్రాచేతసుఁ డని పిలువఁబడుచుండెడివాఁడు, తరువాత నాతఁడు కాల కర్మవశంబున యోగభ్రష్టుఁడై యొక బోయవనితతో సాంగత్యము కలిగి తుదకుఁ దన క్షాత్రముచేఁగాఁబోలు భిక్షావృత్తికిఁ గడంగక

దారిదోఁపిడివృత్తిచేఁ గుటుంబభరణమునకు దిగి క్రమక్రమమ
నొకనాఁ డతఁడు సప్తమహర్షులు భార్యాసమేతులై యరుగుచు
వారి నడ్డగించి వారివలనఁ "దారక" మంత్రోపదేశ మొంది
దారుణవృత్తిని వీడి మహత్తరతపోనిష్ఠయందు నిమగ్నుఁ డయ్యెన
కట్టకడ కాతఁడు వల్మీకసంభవుఁడై వాల్మీకి యను యోగి యయ్యె
వ్యవహరింపఁ బడెను. ఇది యాతనిసంగ్రహజీవితచారిత్రము.

శ్లో. "ఋషయోఽప్యుగ్రతపసో దైవే నాభిప్రపీడితాః
ఉత్సృజ్య నియమాం స్తీవ్రా న్భ్రశ్యంతే కామమన్యుభిః".

అని వాల్మీకియే వ్రాసికొనెను. తొలుత యోగభ్రష్టుఁడై మ
మహత్సంగముచేఁ దన యోగనిష్ఠను గొనసాగించుకొనఁగలిగ
"మహత్సంగ స్తు, దుర్లభో, అగమ్యో, అమోఘశ్చ" యనినా
నారదమహర్షి.

ధర్మవ్యతిరిక్త మగు కామమువలన మానవున కెటుల ము
వాటిల్లునో రామాయణమునందు వాల్మీకిచేఁ బూర్తిగ వివరింపఁ
నని నే నీవఱకె వ్రాసియుంటిని. దశరథుఁ డే తీరునఁ దన కామ
శత్వముచే మృతి నొందెనో కూడ వ్రాసియున్నాను. కాని వా
యరిషడ్వర్గములోఁ గామమునకే తన కావ్యమునందంత ప్రాముఖ్య
నిచ్చుటకుఁ గారణ మేమి? ఆ కామమే ధర్మబద్ధ మైనచో నయ
మానవుని మోక్షమున కెటులఁ గొంపోవును? ధర్మబద్ధ మగు కా
మెట్లుండును? ధర్మవ్యతిరిక్తకామ మన నేమి? వానియందలి భేద
వాల్మీకి యే తీరున గుర్తించెను? మున్నగు విషయములు మన
తెలిసికొనవలసియున్నవి. కింబహునా? శ్రీమద్రామాయణరచ
వాల్మీకిమహర్షి యం దుద్భవించిన కామమే మూల మని నే నీ వా
మునందుఁ బొందుపఱచుచున్నాఁడను.

కామమే యీ నవరసాత్మక మగు ప్రపంచసృష్టికి మూలము "రసో వై సః" యను శ్రుతి యీశ్వరునిరసస్వరూపునిగాఁ బ్రతిపాదించు చున్నది. కావున నీ సృష్టి యంతయు రసమయ మనుట నిర్వివాదము. కామమునుండియే నవరసములందుఁ బ్రధానమగు శృంగారము పుట్టినది. అట్టి శృంగారరసముయొక్క పరిణామములే మిగిలిన రసము లనినఁ దప్పు కాదు. శృంగారము లేనిచోఁ గామోద్దీపనము కాదు. ఉద్దీపితకామమున కుపహతి కలిగినప్పుడు క్రోధ మావిర్భంచుచుండుట సహజము. శృంగార రసోత్పత్తికి స్త్రీ పురుషు లిరువురుఁగూడఁ గారణములు. ఒక్కపురుషునివలనంగాని యొక్కస్త్రీవలనఁగాని యీ ప్రవాహరూపమైన భూతసృష్టి నిర్వహింపఁబడఁజాలదు. వ్యాసాచార్యులు:—

శ్లో॥ "విలోక్యైకాంతభూతాని భూతా న్యాదౌ ప్రజాపతిః
స్త్రియం చక్రే స్వదేహార్ధం యయా పుంసాం మతి ర్హృతా॥"

(శ్రీమద్భాగవతము) అని కాశ్యపుఁడు దితియందు మోహాతిరేకముచేఁ దవులుకొని, తన కుమారుఁ డైన యింద్రునే జయించునట్టి పుత్రుఁడు తనకుఁ గలుగవలె నని దితి కోరుటచే నట్టి పుత్రు నామెకుఁ బ్రసాదింపవలసివచ్చె నని చెప్పియున్నాఁడు. భూతసృష్టికివలెనే వాఙ్మయసృష్టికిఁ గూడఁ గామమే మూల మని వేదము చెప్పుచున్నది. "ప్రజాపతి ర్వై ఇద మాసీత్ - తస్య వాగ్ద్వితీయా ఆసీత్ - తం మిథున మభవత్ - సా గర్భ మాధత్త - సాఽస్మా దపాక్రామత్ - సా ఇమాః ప్రజాః అసృజత - సా ప్రజాపతి మేవ పునః ప్రావిశత్" ఇత్యాది ప్రజాపతిసరస్వతులకలయికచే నీ సృష్టియంతయు వాఙ్మయరూపమునఁ బ్రసరించుచుండె నని వేదమువలన సువ్యక్తమగుచున్నది. "వాగ్వ్యజో- వాచో వై ప్రజాః విశ్వకర్మా జజాన" అనుటచే నీ సృష్టియంతయు శబ్దమయము. "H. Sperber" అను పాశ్చాత్యవాఙ్మయశాస్త్రజ్ఞుఁడుగూడ నీ తీరునఁ గామమే వాఙ్మయ

సృష్టికిఁ గారణ మని నిరూపించెను :- "The sexual needs have h
the largest share in the origin and development of languag
The first sounds uttered were means of communication a
summoning the sexual partner; and in the later developme
the elements of speech were used as an accompaniment, to t
different kinds of work carried on by primitive man".

అనఁగా "భాషోత్పత్తికి స్త్రీపురుషుల ప్రథమసంయోగసంబంధమే విశే
కారణ మనియు, భార్యాభర్తలు తమ పరస్పరభావస్పష్టీకరణ మొ
రించుటకే తొలుత వాఙ్మయ ముపయోగించికొని యనంతరము వా
సంసారపోషణము, లోకయాత్రలకొఱకై యయ్యది విపులీకరింపఁబ
నియు నా పండితుఁడు వ్రాసెను. ప్రకృతిపురుషప్రథమసమా
సంభాషణమె ప్రణవనాద మనియు నద్దానినుండియే శబ్దమయప్రప
మంతయు నుత్పన్న మయ్యె ననియు మన మహర్షు లీవఱకే సిద్ధాంతీ
కరించియున్నారు. వే యేల? అనాదినుండి నేఁటివఱకు స్త్రీపురుష
భోగసాధనములకై యనేకశాస్త్రములు, వివిధకళలు, యసంఖ్యాతో
కరములును గనిపెట్టఁబడిన వని "Nay, more, that the sexual impu
ses have contributed to the highest cultural, artistic and soci
achievements of the human mind". అని "Freud" తత్త్వశాస్త్ర
జ్ఞుఁడు తెలిపియున్నాఁడు. యజ్ఞములు, వ్రతములు, తపములు, దా
ములు తుదకుఁ ద్యాగములుగూడఁ గామసంభవములు. స్త్రీపురుషా
రాగప్రబోధితములు. కావ్యములుగూడ నేల కాకుండ నుండఁగల
"సహయజ్ఞాః ప్రజా స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః, అనేన ప్రసవిష్యధ్వ
మేష వో౽స్త్విష్టకామధుక్" అని గీత తెలుపుచున్నది. కావ్యము క
యొక్క యజ్ఞము. శబ్దములు మంత్రములు, రస మాజ్యము
పాత్రలు పాత్రములే, కామ మగ్ని. రామాయణకర్త యు
వాల్మీకి యాఱితేఱిన రసికుఁడు. అతఁడు జన్మచే దేవఋత్విజు
డగుటచే స్వచ్ఛ మగు సాత్త్వికప్రవృత్తి హృదయమున సహ

ముగఁ గలవాఁడు. అతఁడు "తారక" మంత్రోపదేశానంతరము తన పూర్వజీవితచరిత్రనుండి పూర్తిగ విముఖుఁడై యఖండితతపోనిమగ్నుఁ డయ్యెను. తన్మూలమునఁ దన పూర్వాశ్రమమునందలి దుష్టకామము నంతయు నిరోధించివైచెను. కామమును నిర్జించుటకును నిరోధించుటకును జాల వ్యత్యాసము కలదు. దానిని నిర్జించుటకుఁ బూర్వమద్దాని ననుభవించినంగాని కేవల భోగమువలన నెన్నండును నుపశమింపదు. ఆ విషయ మీవఱకే మనువుయొక్క వాక్యములచే నిరూపించియుంటిని. చిరకాల మా ఋషిపుంగవుఁడు సమాధినిమగ్నుఁడై తన యోగసమాధిప్రభావముచేఁ దనయందలి నీచకామము నంతయుఁ బుటపక్వ మొనరించెను. కాని యియ్యది నిర్బీజము కాలేదు! అతని మనోమయకోశమునం దెచ్చటనో యయ్యది డాఁగియుండెను. ఇటు లుండ నాయోగివర్యుఁ డొకానొక పుణ్యదివసంబునఁ(పుణ్యదివస మని నాయభిప్రాయము. ఏలన నా దినముననే శ్రీమద్రామాయణమహాకావ్యమునకు బీజావాప మొనరింపఁబడెను కావున) దమసానదీజలంబులఁ గ్రుంకులిడ నేఁగెను. అట్లేఁగినయాతఁడు జలంబుల దిగి స్నానమాచరించుటకు మాఱుగ స్నానార్థము శిష్యునిచేతివల్కలమును గొనియు, నా నదీతీరంబున నత్యంతరమణీయంబుగ వ్యాపించియుండిన వనప్రదేశంబున నటునిటుఁ దిరిమ్మరఁజొచ్చెను ! కారణము ? దైవనియోగము! మానవశక్తి కగోచరము. ఫలమువలన నా దైవము నెఱుంగవలసినదే. తమసాతీర మా ఋషిపుంగవుఁ డెఱుంగనిదా ? ఈవఱ కెన్నిసారు లా మహనీయుఁ డా నదియందుఁ దాన మొనరించియుండలేదు ? "Newton" మహాశయుఁ డా వఱ కెన్నిమాఱులు తన తోఁటలోని బదరీఫలములు నేల రాలుటఁజూచియుండఁడు ? ఎద్దియేని యొక నూతనవిషయమును లోకములోఁ బ్రవేశపెట్టుసంకల్ప మీశ్వరునకుఁ గలిగెనేని యాతఁడు తన యపూర్వచైతన్య మొక మానవమాత్రునియం దావిర్భవింపఁ

జేయుచుండుట క్రొత్త కాదు. కేవల మొక మనుష్యమాత్రుం డ
పరిపాలకున కొక విమాత్నసంకల్ప ముదయించెనేని మొందటియం ద
సంకల్పశక్తి సంచలనము కలిగింపదు? ఈ సృష్టియందలి మను
మొదలు మహామేరువువఱకుఁ బిపీలిక మొదలు బ్రహ్మపర్యంతము
ప్రతిచేతనాచేతపదార్థముకూడ నీశ్వరశక్తి ప్రేరితము లనుట యా
మతసిద్ధాంతము.

దానిని నేటిపాశ్చాత్య విద్యాప్రవీణులు "Determinism" అని య
క్షేపించిన నాక్షేపింతురుగాక. అందునను మహత్తరోత్తేజకర సంఘట
ములం దీశ్వరశక్తియు దాని యమోఘ సంచలనములు నీమన్నా
జ్ఞానము గలవారలకు గోచరింపకమానవు. అయ్యది పైకేమియ
నార్భాట మొనరింపకుండఁ జాపక్రింది నీరువలెఁ బాఱుచుండును. అ
యమోఘముహూర్తావిర్భావమునే శ్రీరామచంద్రుఁడు "నను దైవప
కర్మ తత్" అనెను. కడకు సృష్టికర్త యగు బ్రహ్మ వాల్మీక్యాశ్ర
మునకు దిగివచ్చి "మచ్ఛందా దేవ తే బ్రహ్మన్ ప్రవృత్తేయం స
స్వతీ"యని యుద్ఘోషించినమీఁదటనైన నాస్తికవాదు లా దై
నిమోగమును నమ్మకుండిన నుండవచ్చునుగాని, యే యాస్తికుం
కా దని యనగలఁడు? వాల్మీకి స్నానార్థ మా నాఁడుబయలువెడ
తమసాతీరవనవిహారమునకు దిగెను! దానివలనం గలిగిన సంఘటనము
నాఁటితో నా మునివర్యుని హృదయకోశమునం దెచ్చటనో డా
యుండిన కామబీజము పై కుబికి యయ్యది యొక మహత్తర కావ
రూపమున నీ లోకమునం దావిర్భవించెను! ఆ మహాత్ముని హృదయ
క్షేత్రమందుఁ బూర్వాశ్రమమునందలి శృంగారరసానుభూతి సంస్కా
బీజము కరుణారసతరంగితమై శోకరూపము దాల్చి యాతనికన్నీ
నుండి యనమాన క్రోధవహ్ని బయలువెడలి లోకమునందలి మాన
కోటి పాపాటవుల దహించు సామర్థ్యము గల శబ్దోత్పత్తికిఁ గార

మయ్యెను! ఆహా! మహాత్ముల కామమువలనఁగూడ లోకమున కెంత యుపకృతి కలుగఁగలదు! దశరథుని పుత్రకామేష్టియం దెందఱు పేద పాదలు సత్కరింపఁబడలేదు! అందలి రహస్యము ఋషులకే తెలియును. కానున్న యజ్ఞ సంరక్షణార్థము గొంపోయిన రామచంద్రునకు సీతాకళ్యాణ మేల నా విశ్వామిత్రుఁడు గావించును? త్యాగయ్య పైఁగ "మాజానకి చెట్టబట్టగ మహరాజవైతివని" ఎలుఁ గెత్తి చాటెను! నీచు లగువారికామమో? అది వాలిరావణాదులకామము వలె సర్వవినాశహేతు వగును. అయ్యది లోకోద్వేజజనకము. తుచ్ఛము.

వాల్మీకి యా నాఁడు తమసాతీరంబునఁ దిరుగులాడుచుండిన సమయంబున నాతఁ డొక క్రౌంచమిథునము కలియుచుండుట గమనించెను. మిథునవ్యాపారనిమగ్నమై, మహత్తరానందసుఖ మనుభవించుచుండిన యా క్రౌంచయుగ్మములోని మగపులుంగు నొక వ్యాధుఁడు తన బాణముచేఁ జంపివైచెను! ఆ పక్షిద్వయమిథునానంద పారవశ్యముతో పాటుగ నా మానిహృదయ మొక విలక్షణ శృంగార రసస్థాయి నందెను. అట్టియనిర్వాచ్యరసానుభూతియం దోలలాడుచుండిన యా ఋషివర్యునిహృదయ మొక్కసారిగ వ్యాధబాణముచేనిర్భిన్నమైనట్లయ్యెను! తా ననుభవించెడి యానందమున కతినిష్ఠురమైన విరుద్ధప్రతిఘటనము సంభవించుటంజేసి యా యుదారుని మానసమున విషాదము, జుగుప్స రేకెత్తి వానివలన శోకాగ్ని త్రుటిలో రగుల్కొని యయ్యది తన రసానుభూతి కంతరాయము కలిగించిన వ్యాధునిదెస క్రోధావేశముగఁ బరిణమించెను!

ఇచ్చటఁ బాఠకుల కొక సందేహము కలుగవచ్చును. వాల్మీకికిఁ గామోద్రేకము కలిగినటుల శ్రీమద్రామాయణమునం దెచ్చటను జెప్పఁబడియుండలేదా! "శోకార్తస్య ప్రవృత్తో మే శ్లోకో భవతు

నా౽న్యథా" యనిమాతృమే శిష్యునితో వాల్మీకి యనినటుల రా
యణ పీఠికయందు వ్రాయఁబడినదికదా యనవచ్చును. అయ్యది
కాదు. బుద్ధిమంతు లగువార లెవ్వరును దమకుఁ గామవికారము క
నప్పుడు దానివలనఁ గలిగిన మనోవైకల్యమును బైకి వెలిఁబుచ్చ
దీనికి పాశ్చాత్యమనస్తత్వశాస్త్రజ్ఞుఁ డగు 'Freud' 'Sexual Censor
అని పేర్కొనెను. అతని కట్టి శృంగార రసాభినివేశము కలిగియుండని
క్రౌంచమిథునములో నొక పక్షిని వేటకాఁడు కొట్టినందుల కేల
ముని శోకింపవలెను? పక్షులను మృగములను వేటాడుట ప్రభువుల
గూడ నలవాటు కదా! పాండురాజు వంటి ప్రాజ్ఞుఁడే మృగమిథునము
గొట్టెనని వ్యాసుఁడు రచించెను. దైవయోగముననయ్యది ఋషిమిథు
మగుట తటస్థించుటచే నా రాజునకు శాపము గలిగెనుగాని యయ్య
సాధారణ మగు మృగమిథున మైనచో! ఇఁక నొకమూర్ఖుఁ డగు బో
వాఁడు కొట్టుటచే వాల్మీకియట్టిధీరుఁడు శోకింపవచ్చునా ? తో
దొల్త నా మిథునము విహరించుచుండ నా ఋషి యచ్చట నేల ను
వలెను ? యోగనిష్ఠ ననుష్ఠించువారు మిథునీభూత మగుచుండు
కాలములందు జంతువులను జూచుట నిషిద్ధముకదా ? కాలవశమ
నట్టి సన్నివేశ మొకటి తనకంటఁబడిన నచ్చటనుండి యతఁడు పరా
ఖుఁడు గావలెను. అటు లగుటకుఁగూడ వీలు లేకున్నయెడ శ్రీక
భగవానుఁడు చెప్పినట్లుగ "సర్వస్వభావకర్మాణి న ప్రశంసే న్న గర
యేత్ విశ్వ మేకాత్మకం పశ్య న్ప్రకృత్యా పురుషేణ చ॥ "సర్వ
భావ కర్మాణి యః ప్రశంసతి నిందతి స ఆశు భ్రంశతే స్వార్థా
అనత్యాభినివేశతః॥" ఆరీతిగ విహరించుట పక్షులస్వభావ మని
వానిని వధించి తన్మాంసముచే జీవించుటా కిరాతుని స్వభావమని
తలంపలేదు? అట్టి విషయ సంభోగ సందర్శనాదులవలనఁ గలిగెడి సు
దుఃఖములు నిస్సంగ యోగులకుఁ దగునా ? కావున వాతీరున వా

యానాఁడు రాగవ్యసనగతుం డగుటకుఁ గారణ మామునివర్యుని హృదయ కుహరమును బూర్వాశ్రమ వాసనాబీజము నిశ్శేషముగ వీడి యుండ లేదనుట స్పష్టము. నిద్రాబలముచేఁ గుంభకర్ణుఁ డాహార వ్యవాయములను మఱచినటుల తన యోగబలముచే వాల్మీకి తనయందలి పూర్వ సంస్కారముల నణంచెనేగాని నిర్జింపలేదు. దానికాతఁ డింకొక జన్మ మెత్తవలసియుండెను. కాని యీశ్వరున కా ఋషివర్యునికి జన్మ పరంపర ప్రసాదించుట కిష్టములేదు. అందుచే నాతని కా క్రౌంచమిథున దృశ్యమును జూపి యా "వజ్ర పంజర నిభంబైన" యాతని హృదయమును మథించి యందుండి మరందనిష్యంది యగు మహాకావ్యము నుత్పత్తిల్లునట్లుగ నావిష్కరించి యనుగ్రహించెను! మహానదులుకూడఁ దొలుదొల్త గిరి రంధ్రములనుండి స్రవించెడి చిన్నచిన్న నీటిబిందువులచే నేర్పడినవే. కేవలమొక పక్షికైన కరుణారసమున కంత హృదయ మథనశక్తియుండుననుట లోక స్వభావ విరుద్ధము. కాలముచే నయ్యది క్రమక్రమముగ నుపహత మగును. కామమట్లు నశింపదు. గాంధి మహాత్ముఁడు తన స్వీయ చరిత్రయందు, తండ్రి మరణవేదన నొందుచుండినను నాతఁడు భార్యను వీడి యావలకు రాఁజాలకుండె నని వ్రాసికొని యున్నాఁడు!

సర్వసాధారణముగఁ గామోద్రేకము గల స్వభావము కలవారొక శృంగారరసదృశ్యమును జూచుట తటస్థించెనేని వారుపూర్తిగ నా యా వస్తువులతోఁ దాదాత్మ్యమును జెందుట తప్పదని పాశ్చాత్య మన స్తత్త్వశాస్త్రజ్ఞుఁ డగు "Freud" తాను రచించిన "A General Introduction to psycho-Analysis'' అను గ్రంథమునఁ జెప్పియున్నాఁడు. ఆతఁ డొక సన్నివేశమును వర్ణించుచుఁ జెప్పిన వాక్యములు మన వాల్మీకి యెడ సందర్భించుటచే నిట నుదాహరించుచున్నాను :-

"But, when the condition of love is develope
fullest intensity altruism coincides with investment
object with libido. As a rule the sexual object draw
a portion of the ego's narcissim, which becomes appa
what is called the "sexual over-estimation", of the
If to this is added an altruism directed towards the
and derived from the egoism of the lover, the
object becomes supreme; it has evidently swallowed
ego". ఈవాక్యముల నాశయము సమర్థించుటకు "Gothe's"
Ostliche Divan" అనెడి కథనుండి విపులముగ నిరూపించెను
త్రిముగఁ బై దాని కర్థము నిందు సూచించుచున్నాను.
యుద్రేకస్థితి నొందు నప్పుడు నిరవధికమై యా ప్రేమ
దర్శించెడి వస్తువులోఁ దాదాత్మ్యమునొందును. అప్పుడావస్తు
హృదయము నాకర్షించి యాతనివ్యక్తిత్వమును విలీనము గా
అట్టి తఱి నావస్తువు నా కామాతురుఁ డారాధించుట తటస్థ
దానికిఁ దోషుగ నా విమోహితుని హృదయములోని ప్రే
విజృంభించి యావస్తువు దెస వెల్లి విరియ మొదలిడెనేని యా
స్పద మగు వస్తువే విశ్వరూపమై ప్రియుని యాత్మనిస్మృతి
నాపాదింపఁగలదు." ఇట్టి యుద్రేకస్థితినే కాళిదాసు "కామా
ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు"అని యుల్లేఖించి యున్నాఁడ
దిగ్భ్రమస్థితియే, నాఁడు వాల్మీకికి సంప్రాప్తించెను.
నందు వ్యాఘ్రమును గాంచి భీతిచెందిన వాని భయో
జాగ్రదవస్థ కాతఁడు వచ్చినను వీడని యట్లుగ, నా యుద
క్రౌంచమిథునదృశ్యమును వీడఁజాలకుండెను!

శ్లో॥ "ఉపవిష్టే తదా తస్మిన్ సాక్షాల్లోకపితామహే
"తద్గతేనైవ మనసా వాల్మీకిర్ధ్యానమాస్థితః"(రామా
"సాక్షాల్లోకపితామహుం" డావిర్భవించినను, వచ్చి కూర్చుం

కని కాపూరోద్రేకస్థితి యుపశమింపలేదు! హేతు వేమి? కేవల
ణమా? "ఈ నీరాశ నిటల వచ్చితి" నని గజేంద్రునివలె నొక
క కామసంజనితోద్రేకము, వేఱొకవంక వ్యాధబాణవ్యథ. అటు
వాత వాని నపహ్రియత్నముగ శపించుటచేఁ గలిగిన జుగుప్స, సుఖాను
తిసమయమునఁ జచ్చిన పక్షిపై కరుణ, తుదకట్టి విపరీత రసా
ాదులచేఁ గలిగిన దన యోగభంగమునకుఁ బశ్చాత్తాపము, నందు
: ప్రాయశ్చిత్త మేమనఁ బరితాపము. ఇన్ని విరోధరసము లాతని
ననము కలంచివై చి భూకంపము నందలి యగ్నిపర్వతమువలె నుడి
్ చుండెను. స్మశానవాటిక దృశ్యమునందలి హరిశ్చంద్రున కింద్రా
ప్రిత్యక్షమైన నాతఁడు నరకుగొనవియట్లుగ నా బమ్మ సత్య
మునుండి వచ్చి యెదుటఁ గూర్చున్నను వాల్మీకి మనసు ప్రసన్నత
నలేదు ! ఎదియో యభూతకల్పనములతో నొక విషమసంఘటన
్ గల్పించి యూరూధులగు యోగులను భ్రష్ట మొనరించుట దేవ
లవా టని యాతని హృదయము కొట్టుకొనుచుండెను. కాని
కిఁ గారణ మాబుషి హృదయమందలి కామబీజమే యని యాతఁ
ంగనంత సూక్ష్మతరముగ నయ్యది యాతని తబ్బి బ్బొనర్చె నని
ఁ డూహింపలేదు ! అటు లనుటచే నంతసూక్ష్మముగ నున్న బీజ
కౌంచమిథునమును జూచినంతటనే యంతగ నుద్రేకించునా యని
లు ప్రశ్నింపవచ్చును. ఈవిషయమున Freud మహాశయుఁడొక
ాహరణము నిచ్చియున్నాఁడు :—

"A man to whom genitals and all the attractions in a
n now mean nothing, can be aroused to irresistable sexual
tion only by a shoe-clad foot of a certain shape ; he can
nber an event in his sixth year which determined this fixa-
f libido",

"ప్రకృతమునఁ దనకు స్త్రీజనావయవ సందర్శనముచేఁగూడ నెట్టి
ాద్రేకము జనింపకున్నను, కాలవశమున నట్టి పురుషుఁడొకా

నొక విధ మగు కాలిజోడు కలిగిన స్త్రీ పాదమును జూచుట
నేని యాతనియందు దనివారణీయ మగు కామోద్రేకము పొ
గలదు! అట్టి యపూర్వ సంఘటనమున కాతని యాఅవమేట
రొుక పాదచిహ్న స్మరణమే యని నిశ్చయింపవలసియున్నది".
కళాపూర్ణోదయములోని శాలీనుని కథఁ జదివితిమేని యట్టి సన్ని
వెందులకుఁ గలుగునో కొంత యర్థముగాక మానదు. ప్రపంచ
శక్తు లన్నింటిలోఁ గామమును మించిన శక్తిలేదు. అయ్యదియే
ద్రుని బంధించిన యద్భుతనక్రము! అది అజేయము. "ఇంద్రి
మనశ్చాస్మి" అని నాఁడు భగవంతుఁడు. కాముఁడు మన
అందుచేతనే బ్రహ్మాదిదేవతలు విష్ణువు నాశ్రయించి" "యీ దశ
బాధ మనుష్యావతార మెత్తి నీవు తొలంగింపుమని" యాతని పై
చేసినారు! ప్రహ్లాదునియట్టి పరమభక్త శిఖామణిగూడ నీ కామ
భీతిల్లినాఁడు :—

శ్లో॥ జిహ్వైకతోఽచ్యుతవికర్షతిమా వితృప్తా ।
శిశ్నోఽన్యత స్త్వగుదరం శ్రవణం కుతశ్చిత్ ।
ఘ్రాణోఽన్యత శ్చపల దృక్క్వచ కర్మ శక్తిః
బహ్వ్యస్సపత్న్య ఇవ గేహపతిం లునంతి" (భాగవ

అట్టి మనసిజశక్తిని జయించుట కొక్కటియే మార్గ మని బ్రహ్మ
కుపదేశించి వెడలిపోయెను. అయ్యది నిర్జితకాముఁడగు రాముని
రచించినం గాని వాల్మీకి తరించు నుపాయము లేదు. కృష్ణభగ
నుడివినటుల నొక్కటే మార్గము వాల్మీకికి సులభ మైనది.

శ్లో॥ "యోగినోఽపక్వయోగస్య యుంజతః కామ ఉత్థితైః
ఉపసర్గై ర్విహన్యేత తత్రాయం విహితో విధిః ॥
"కాంశ్చి న్నామ మనుధ్యానా న్నామసంకీర్తనా దిభిః
యోగీశ్వరానువృత్యా చ హన్యాదశుభా న్ శుభైః"
(భాగ

రీతిగ విరించి యా తపోధనుని హెచ్చరించి వెడలిపోయెను.

కామోద్రేకమునుండి కావ్యము వెడలునాయని శంకింపవలదు. ట్టి యుద్రిక్త హృదయ మొక సాత్త్వికుని దయ్యేనేని యయ్యది రస వబంధురమై దివ్యతేజముచే నలరారఁగలదు. "తేజోవ యీా" క్కని వేదము చెప్పుచున్నది. సాత్త్వికుని హృదయ మెండు రియువంటిది. రాజస తామస హృదయములు పచ్చికట్టెలు. మన ఒక పచ్చికట్టెను గాల్చినచో నయ్యది యుడికి తన స్వరూపమును లోప్వుటయే కాక దానిని ముట్టినచో మనచేయికూడఁ గాలును. నియందలి యుష్ణతచే నెట్టి యుపకృతి లోకమున కుండదు. ఎండు ను గాల్చినచో నందలియుష్ణముచే షడ్రసోపేత మగు చక్కని పాక ను దయారుసేసి దేవతాతిథిపూజన మొనరించి మనము సుఖముగ ంచుటయే కాక నాకట్టమండుటచేఁ గలిగిన దీప్తివలన మన పరిసరముల వరించి బాధించునట్టి యంధకారమును బాఱఁదోలఁగలము. ఆ తీరు

పరమసాత్త్వికులయందలి కామక్రోధాదులు గూడ లోకోపకారక లు. విశ్వామిత్రుని యలుకచే హరిశ్చంద్రుఁడు శాశ్వతకీర్తి గాం . అగస్త్యుని శాపముచే నింద్రద్యుమ్నుఁ డొక్క జన్మలో ని బ్రత్యక్షమొనరించుకొనఁ గలిగెను ! వాల్మీకి మహర్షి దయముగూడ పరమసాత్త్వికమగుట చేతనే మెల్లఁగ నాతని హృద వేదన మంతయుఁ గ్రమముగఁ దేలికొనుటనే పాశ్చాత్యులు blimation of sexual impulse" అందురు. అయ్యది యోగ్యులకే ్యము. మహాభక్తుల కది తృణప్రాయము. Love is an intoxica- " అనినాఁ డొక మహాకవి. అట్టి యున్మత్తత నుండి విడివడుటకే తీ వ్యాసుఁ డుపాయమును సూచించియున్నాఁడు. అయ్యది కృష్ణభగ ఁడు గోపికలతో ననియున్నాఁడు :—

శ్లో॥ "న, మయ్యావేశితధియాం కామః కామాయ కల్పతే ।
భర్జితాః క్వథితా ధానాః ప్రాయో బీజాయ నేష్యతే".

కావునఁ దన కామబీజము నీ శ్వరావతారమగు శ్రీరామచంద్రుని య
వర్ణనముచే నిర్బీజ మొనరించుకొనఁ దలంచినాఁడు వాల్మీకి. తనశృంగా
రసాభినివేశమంతయు సీతారాముల యందు మూర్తీభవింపఁ జేసె
కాకున్న "దర్శయంతి శరన్నద్యః" "మీనోప సందర్శిత మేఖలానా
"చంచచ్చంద్రకరస్ప" ర్శేత్యాది వాక్యములు రామచంద్రుఁడు
సోదరునితోననునా? "రేమిరే మునితాన్సర్వాః భర్తృభిస్సహితారహ
యని బాలకాండలో పండ్రెండేండ్ల బాలు రాఱు వత్సరముల బా
లతో రహస్యమునఁ గ్రీడించిరని వాల్మీకి రచించెనే! శ్రీరామచందు
మర్మావయవములుగూడ నాంజనేయునిచే సీత యెదుట వర్ణింపఁజేయు
శృంగార రసానుభూతియా? కరుణరసమా? సుందరకాండ యన
మేమి? శ్రీరామలక్ష్మణు లింద్రజిత్తుని "సర్పశిలీముఖ" ములచే బం
పఁబడినతఱి రావణుఁడు తన విమానములో సీతను గొనిపోయి, రా
లక్ష్మణులు తన కుమారునిచేఁజంపఁబడిన దృశ్యమును జూపుమని త్రి
కాజ్ఞాపించిన తఱి యామె సీతను గొనిపోయి దారుణమగు నా దృ
మును జూపుచుండ సీతచే "స్తనౌ చావిరళౌ పీనౌ మమేమౌ మ
చూచుకౌ" అని వాల్మీకి యనిపించుట కేమన వలయును? ఎ
నిగ్రహించినను వాల్మీకి హృద్గత శృంగార రసోద్రేకమా తీరున ప్రతిఘ
మునందును బొంగి పొరలుచుండి నటుల మనకుఁ జూపట్టక మాన
Signor Moravia యను ఇటలీదేశ పండితుఁడు "I mean, rather, th
the writer should become the preson he is writing about"
"కవికిఁ దాను రచించెడి కావ్యములోని నాయకుఁడుగూడఁ దన ప్ర
బింబము కాకతప్ప" దని నిర్ణయించెను.

వాల్మీకి శాపవాక్యము.

శ్లో॥ "మానిషాద ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీస్సమాః ।
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్"॥

ఈ శ్లోకమువిషయమై గోవిందరాజ మహేశతీర్థాదు లతివిపులముగఁ జర్యలకు దిగి విమర్శించి తమకుఁ దోఁచిన రీతి నర్థనిర్ణయ మొనరించిరి. వా రొనరించిన వ్యాఖ్యానము లన్నియు నిట నుల్లేఖించుట చర్వితచర్వణ మగును. ఇందు వాల్మీకి వ్యాధుని శపింపఁబోయి యప్రయత్నముగఁ దన జీవితచర్యనే ప్రతిబింబించునట్టి యొక స్త్రావక వాక్యమును బలికి యయ్యది శాపవాక్య మనియు శోకముచే నుత్పన్న మైన శ్లోకమనియు భ్రాంతి నొందెను. నేను రచించిన తీరునఁ బెక్కు-విరోధరసము లొకేసారి యాపరమశాంతుని హృదయమునందుయ్యాఁల లూఁగుచుండుటచే నాతఁడు విభ్రమము చెందుట సహజమని లోకానుభవముగలవారి కెల్లరకును దెలియని విషయము కాదు. ధీరశాంతుని ముఖమునుండి యపశబ్ద ముచ్చరింపఁబడదు. వరూథిని ప్రవరు నాలింగన మొనరించుకొనినతఱి నాతఁడు "హా శ్రీహరీ" యని పలికెనే గాని "ఓసీ! ముండా" యని యనలేదు. ఈ శ్లోకమునందలి "మా, అగమః" యను పదములు వాల్మీకి సహజసాత్త్విక హృదయమును వ్యక్త మొనరించుచున్నవి. "Freud" మహాశయుఁడు తన "Psycho-Analysis" గ్రంథమున "Slip of the tongue" అనగా నోరు జాఱుటందువలననని విమర్శించి యీ క్రింది యభిప్రాయముల నొసంగియున్నాఁడు:—

"They are not accidents ; they are serious mental acts they have their meanings ; they arise through the concurrance, perhaps, better, the mutual interference, of the different inten. tions".

"The Commonest and also the most noticible form of slip of the tongue, however, is that of saying the exact opposite of what one meant to say".

వ్యక్తివివేకము

శ్రీ భాగవతుల కుటుంబరాయశాస్త్రి, ఎం. ఏ.,

ధర్మములు కలవాఁడు పుట్టఁగలఁడు—అనినపుడు" స కో౽ప్యుత్పత్స్
యం ప్రతి యత్నో మే సఫలీ భవిష్యతి— "ఎవని విషయమున నా
త్నము సఫలమగునో, వాఁడెవఁడో యొకఁడు పుట్టఁగలఁడు" అని య
వలయును—అనఁగా యత్ (ఎవఁడు) శబ్దము, తత్ శబ్దము (వాఁ
రెండును నిచట సరబల లభ్యములై, యూహ్యములే యగుచున్నవి..

"య శ్చైక వాక్యే కర్తృత్వే నోక్తో య శ్చేద మాదిభిః
తచ్ఛబ్దేన పరామర్శో న తయో రుపపద్యతే (6)
యతో౽ భ్యక్షాయమాణో౽ర్థః న తేభ్యః ప్రతిపద్యతే
న చాసౌ తత్పరామర్శసహిష్ణు రసమన్వయాత్" (7)

(అ స్తరశ్లోకము

ఒకే వాక్యమునం దేది కర్తగాఁ జెప్పఁబడినదో, యేది "ఇదమ్" మొ
లగు శబ్దములచేఁ జెప్పఁబడినదో, ఆ రెంటిని తత్ శబ్దముతోఁ బరా
ర్శ సేయఁగూడదు. ఏలన—కర్తృవాచక పదముయొక్క యర్థము
"ఇదమ్, అదస్, ఏతత్" శబ్దముల యర్థములును, నెదుటఁ గన్పడున
నుండును. (ప్రత్యక్షాయమాణములు) ఎచ్చటనో యున్న వస్తువును దె
తచ్ఛబ్ద మెదుటనున్న యర్థములను, పరామర్శించుట యుచితమ
నుండదు.

ఉదా॥ (1) "స వః శశికలామౌళిః తాదాత్మ్యాయోపకల్పతామ్"
సః = ఆ, శశికలామౌళిః = శివుఁడు, వః = మీరాయొక్క, తా
త్మ్యాయ = శశికలామౌళి స్వరూపమువచ్చుటకొఱకు, ఉపకల్పతామ్
అగుఁగాక—

(2) "ద్వైతబుద్ధి మపాస్యేమాం సా హి సర్వాపదాం పదమ్
ఇమాం = ఈ, ద్వైతబుద్ధిం = నేను, నీవను ద్వైతబుద్ధిని, అపా
వదలి; సాహి = ఆ ద్వైతబుద్ధి, సర్వాపదాం = అన్ని ఆపదలకు
పదం = స్థానము—

(1) "శశికలామాళిః తాదాత్మ్యాయ"— ఈ వాక్యములో "శశికలామాళి" కర్త—శశికలామాళి పదము కర్తృవాచక పదము. "తాదాత్మ్యాయ"అను పదములో నన్తర్భూతముగ,తచ్ఛబ్ద మున్నది. సహజముగ దూరస్థమగు నర్థమునే పరామర్శించు నీ తత్ శబ్ద మచట, ప్రత్యక్షాయమాణమై,కర్తృవాచక మగు "శశికళామాళి"ని పరామర్శించుట యుచితము గాదు. అందుచే నిచట "ఐకాత్మ్యాయోపకల్పతామ్" అని యున్నచో బాగుండెడిది.—అటులే రెండవ యుదాహరణములో "ఇమాం" అను శబ్దము, మన కెదురుగ నున్న యర్థమునే తెల్పును. ఇట్టి యీ పదమును దూరమునం దున్న వస్తువును దెల్పు తచ్ఛబ్దముతో ("సా") బరామర్శించుటయు నుచితముగాదు. "ఏషా హి విపదాం పదం" అని యున్నచో నిర్దుష్టముగ నుండును.— ఇపుడు "ఏతత్" (ఏషా)శబ్దముగూడ సన్నిహిత వస్తువునే తెల్పున దగుటచే పై దోషము రాదు. "ఇమాం" అను పదముయొక్క స్థానములో, సన్నిహిత వస్తువులనే తెలుపు "ఏతాం" "అమూం" పదము లున్నను నీ దోషములే సంభవించును. (సాహి సర్వాపదాం పదం-అను పాఠమే యున్నపుడు, ఏతాం, అమూం పదము లున్నను దోష ముండును.ఏషా హి అని పాఠ మున్నపుడు దోషము లేదు.)

యచ్ఛబ్ద సమన్వయ రీతులు—

ఇవి రెండు రకములుగ నుండును. (1) పూర్వమే యుపక్రాన్తమైన యర్థముఁ దెల్పుటకు మన మొక తచ్ఛబ్దము నూహింతుము. ఈ కల్పిత మైన తచ్ఛబ్దముతో యచ్ఛబ్ద మన్వయించును. కుమార సంభవ కావ్యమున "అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా హిమాలయో నామ నగాధిరాజః""హిమాలయ మను నొక నగాధిరాజము గలదు"—అని హిమాలయ పర్వత ముపక్రాన్తమైనది- దానిని బరామర్శించుటకు "సః" అను పదము లేదు. కాని మనము కల్పింతుము, కల్పిత మైన యీ

తచ్ఛబ్దముతో "యం సర్వశైలాః పరికల్ప్య వత్సం" అను శ్లోకము
యత్ (యం)శబ్ద మన్వయించును. ("స మానసీం మేరుసఖః పితౄణాం
అను పద్యములో 'సః'అనుపదముతో నీ యచ్ఛబ్ద మన్వయించు న
యుచితము గాదు, గ్రంథకర్తకును నభీష్ట మైనది గాదు.)

(2) పూర్వము ప్రకాశిస్త మగు వస్తు వొకటి యున్నది-దా
కర్మగనో, కరణముగనో యన్వయించు మఱియొక పదార్థ మున్న
యర్థముగూడ నచట శబ్దోపాత్తముగాదు. మనము కల్పింపవలసి

ఇట్లు మనము కల్పించినయర్థమునే పరామర్శించుటకు "త
శబ్దమునుగూడ నొకదానిని మనము కల్పింతుము. శబ్దరూపముగ
పాత్తమైన యచ్ఛబ్దము మనము కల్పించిన యీ తచ్ఛబ్దమును
మర్శ చేయును.—పూర్వము విశేష్య ముపాత్తమైనది. తచ్ఛ
నొకదానినే కల్పించినాము. ప్రస్తుతము కర్మాదికమును బోధ
విశేష్యవాచక పదమును, దానిని బరామర్శించు "తత్" పద
గూడఁ గల్పించుకొనుచున్నాము.

ఉదా॥ ఆత్మా జానాతి యత్, పాపం మాతా జానాతి యత్ ॥
ఇచట "ఆత్మాజానాతియత్— అనుచోట—కర్మవాచకపదము
"ఆత్మ దేనిని తెలిసికొననో," అనునపుడు 'తెలిసికొనుట'
క్రియకుఁ గర్మను దెలుపు పదము లేదు.—దానిని మన మూహిం
యును. ఇట్లూహించిన కర్మాదివాచక పదమును బరామర్శించు
దత్ శబ్దమునుగూడఁ గల్పింతుము. ఈ తత్పదముతో నిచట
యత్ పదము సమన్వయించును.—

"యత్ తదూర్జిత మత్యుగ్రం క్షాత్రం తేజోఽన్య భూః
దీవ్యతాత్మై స్తదానేన నూనం తదపి హారితమ్"

అర్థము—

అన్య భూపతేః= ఈ రాజునకు, తత్ =ప్రసిద్ధమైనట్టియు,
తమ్, అత్యుగ్రం=దృఢమైనట్టియు, భయంకరమైనట్టియు,

తేజః=క్షత్రియ తేజస్సు, యత్=ఏదికలదో, తదపి=అదియును, అక్షైః దీవ్యతా అనేన హారితమ్=పాచికల నాడిన (జూద మాడిన) యితనిచేత బోఁగొట్టుకొనఁబడినది.—

ఈ పద్యములో రెండు తత్పదము లున్నవి. "యత్" పద మొక టియే యున్నది. అయినను, పూర్వము చెప్పిన రీతి నిచ్చటఁగూడ శబ్దార్థ సంబంధములు రెండేగాని యంతకు మించిలేవు.— "య త్తత్" అను చోట నున్న "యచ్ఛబ్దము" తదపి అను చోట నున్న తచ్ఛబ్దముతో నన్వయించును.

ఇంతవఱ కిది శాబ్ద మగు సంబంధమే యగును. "తదూర్జితమ్" అనునపుడు లోకప్రసిద్ధమైన యా తేజస్సును బరామర్శించుటకై మనము కల్పించుకొన్న 'యత్' శబ్దముతో నీ తచ్ఛబ్ద మన్వయించును. ఇచటఁ గల్పితమైన 'యత్' పదముతో శబ్దోపాత్తమైన తత్పద మన్వయించుటచే నీ 'యచ్ఛబ్ద' సంబంధ మార్థమైనది.

ప్రస్తుతము "సంరంభః కరికీట" అనుపద్యములో నాల్గవపాద ములో 'యోఽసౌ' అనుచోట 'యచ్ఛ' బ్దమొకటియే యున్నది. దానికి సరియగు తచ్ఛబ్దములేదు. ఇంతకుఁబూర్వము ప్రక్రాన్తమైన యర్థ మును బోధించు తచ్ఛబ్దముతో దీనికి సమన్వయముఁ జేయుద మన్నను, ముక్తకజాతికిఁ జెందిన యీ పద్యమునకుఁ బూర్వోత్తరపద్యసందర్భము లతో సంబంధము లేకుండుటచే నదియును బొసఁగదు. 'యోఽసౌ' అను పదములతో నుపక్రాన్తమైన యీనాల్గవపాదములోనే పైనున్న 'అం బికాకేసరీ' అను పదమును బరామర్శించు తచ్ఛబ్దమును మనము కల్పించి దానితో నీ యచ్ఛబ్దమునకు సమన్వయముఁ జేయరాదా యని యెవ రైనఁ బ్రశ్నింపవచ్చును. కాని యట్లు చేయుట యుచితము గాదు. మొద టనే విశేష్యవాచకపదముండి, తరువాత యచ్ఛబ్ద ముండుచో, మొదట తచ్ఛబ్దములేకున్నను నపుడు గల్పింపవచ్చును. మొదటనే యచ్ఛబ్ద

మున్నచో తరువాత తచ్ఛబ్ద మవశ్యము శబ్దరూపమున నుపాత్తము
వలయునేగాని,యూహాకల్పితము గారాదు. అట్లు వీ లగుచో "య
కోపాగ్నౌ శలభతాం లేభే కామః శివోఽవతాత్ 'అనుచోట'
శివోఽవతాత్' అని మనము 'సః' అను పదమును గల్పించి 'ఎ
కోపాగ్నికి, మన్మథుడు శలభమై పోయెనో, యాశివుఁడు మిమ్ము రక్షి
చుఁగాక' యని యర్థమునుఁజెప్పి యావాక్యముగూడ సరియైనదేయ
యంగీకరింపవలసివచ్చును. కాని యిట్టి వాక్యములు సరియైనవని వి
లంగీకరించుటలేదు. కావున 'సంరంభః' అను పద్యములోఁ గేవలయ
బ్దప్రయోగ ముచితమైనదికాదు,

ఆక్షేపము:—కేవల యచ్ఛబ్దము లేయున్న శిష్టప్రయోగము
గూడ నున్నవి.

ఉదా:-'మీలితం యదభిరామతాధికే సాధు చంద్రమసి పుష్కరై
కృత

ఉద్యతా జయిని కామినీముఖే తేన సాహస మనుష్ఠితం పున

అర్థము:—అభిరామతాధికే=అధికసౌందర్యముగల, చం
మసి=చంద్రుఁడుండఁగా, పుష్కరైః=పద్మములచేత, మీలితంయత్=ము
ళింపఁబడినదనెడి ఏదికలదో (తత్=అది) సాధు=మంచిపని, జయి
కామినీముఖేసతి= అధికసౌందర్యముగల (తనను జయించుశీలముగ
స్త్రీముఖ ముండఁగా, ఉద్యతా=ఉదయించుచున్న, తేనపునః=అచ
ద్రునిచేతనైతే, సాహసమనుష్ఠితం=సాహసమే చేయఁబడినది.

ఇచటఁగూడ యచ్ఛబ్దమొక్కటియేయున్నను, పద్యము స
న్వితమగుచునేయుండుటచే 'సంరంభః కరికీట' పద్యములోఁగూడ యచ
బ్దమొకటియే ప్రయుక్తమైనను దోషమేమియును లేదని యేల చెప
గూడదు?

సమాధానము :—ఈపద్యములో యచ్ఛబ్దమునకుఁగల సంబంధములో దోష మేమియును లేదు. పద్యక్రమములోనే దోషమున్నది.

“సాధుచంద్రమసి పుష్కరైః కృతమ్, మీలితం యదభిరామతాధికే” అని పద్యపాదముల క్రమ మున్నచో బాగుండెడిది. ఇపుడు ‘సాధు’ పదార్థమును బరామర్శించుటకు తత్ ‘సాధు’ అని యార్థమగు నన్వయము వచ్చును. యచ్ఛబ్దము, చివరనుండుటచేఁ బూర్వభాగము నందుఁదచ్ఛబ్దమును గల్పింపవచ్చును. కల్పితమగు నీతచ్ఛబ్దముతో శబ్దోపాత్తమగు యచ్ఛబ్దము సమన్వయము నొందును. కావున నిచట మీరు చూపిన దోషములేదు. ‘సంరంభః’ అను పద్యమున దోషముద్ధృతము గాలేదు.

ఆక్షేపము : “యోసావితి” పద్యమునందు, కేవలము యచ్ఛబ్దమొకటియే ప్రయుక్తమైనదనియుఁ, దచ్ఛబ్దము ప్రయుక్తము కాలేదనియు నెవరుచెప్పిరి ? తచ్ఛబ్దసమానార్థకమగు అదశ్శబ్దము (“అసౌ”) ప్రయుక్తమైనదిగదా- “అసౌ” అను నీపదము నాధారముగ గ్రహించి వాక్యార్థమును బూర్తిచేయ వచ్చును. అందుచే మీరుచెప్పిన దోషమిచట లేనేలేదు.

సమాధానము: ఓ సాధూ, నీది కేవలము దురాశ. - అసౌ అనునది, తత్ అనునది. ఈ రెండును సభిన్నార్థకములు కావు. ఆరెండును సమానార్థకములేయగుచో, “న కేవలం యో మహతోఽపభాషతే శృణోతి తస్మాదపి యస్సపాపభాక్” అను వాక్యము నిరాకాంక్షమైనట్లే, యిచట నీవాక్యముగూడ నిరాకాంక్షమే యయ్యెడిది.

అదశ్శబ్దమును, తచ్ఛబ్దమును, సమానార్థములేయగుచో, నీక్రింది ముక్తకపద్యములో దోషముండవలసివచ్చును.

“అసౌ మరుచ్చుంబిత చారుకేసరః,
ప్రసన్నతారాధిపమండలాగ్రణీః
వియుక్తరామాతురదృష్టివీక్షితో
వసన్తకాలో, హనుమానివాగతః”.

ఈపద్యము, హనుమత్పరముగను, వసన్తర్తుపరముగనుగూడ నన్వం
చును. మరుచ్చుంబితచారుకేసరః = వాయువుచే చుంబిత మై
(స్పృశింపఁబడిన) మనోహరమైన కేసరపుష్పములు (పున్నాగపు
ములు) కలదియు,ప్రసన్నతారాధిపమండలాగ్రణీః = కళంకములేని(స్వ
మైన) చంద్రమండలము ముందుగ నున్నట్టియు, వియుక్తరామాతు
దృష్టివీక్షితః = వియోగమునొందిన స్త్రీలచే నాతురముగఁ జూడఁ
నట్టియు, అసౌ = ఈ, వసన్తకాలః = వసన్తర్తువు; మరుచ్చుంబితచా
కేసరః = తండ్రియగు వాయుదేవునిచే ముద్దుపెట్టుకొనఁబడిన కేసరము
(జూలు లేక జుట్టు) గలట్టియు, ప్రసన్నతారాధిప మండలాగ్రణీః
ప్రసన్నుఁడైన సుగ్రీవుని (తారకు భర్త) సైన్యమునకు నాయకుఁ
ట్టియు, వియుక్తరామాతుర దృష్టివీక్షితః = ప్రియా వియోగ
ననుభవించుచున్న రామునిచే నాత్రముగ నిరీక్షింపఁబడినట్టియు, ప
మానివ = హనుమన్తునివలె, అగతః = వచ్చినది.

ఇచట «అసౌ'' అను శబ్దము తచ్ఛబ్దార్థకమేయగుచో య
బ్దములేనిదే, మనకు సంపూర్ణముగ నర్థమయ్యెడిదికాదు. కాని సం
ర్ణముగ నర్థమగుచున్నది. అసౌ అను శబ్దము యచ్ఛబ్దార్థము
క్షించుటలేదు.

యస్య ప్రకోపశిఖినా పరిదీపితో౽భూత్
ఉత్ఫుల్లకింశుకతరు ప్రతిమో మనోభూః
యో౽సౌ జగత్త్రియలయస్థితిసర్గహేతుః
పాయాత్స వః శశికలాకలితావతంసః.

యస్య = ఎవనియొక్క, ప్రకోపశిఖినా = గొప్పకోపమనెడు నగ్నిహ
ముచే, పరిదీపితః = దహింపఁబడిన, మనోభూః = మన్మథుడు, ఉత్
కింశుకతరు ప్రతిమః = వికసించిన మోదుగచెట్టు వలె, అభూత్
అయ్యెనో, యో౽సౌ = ఎవఁడు జగత్త్రియలయస్థితిసర్గహేతుః = మూ

లోకములయొక్క సృష్టిస్థితి సంహారములకు హేతువో, సః = ఆ, శశికలాకలితావతంసః = చంద్రశేఖరుఁడగు శివుఁడు వః = మిమ్ము, పాయాత్ = రక్షించుఁగాక.

ఇచట యః, అసౌ, సః అను మూడుపదములున్నవి. ఇందులో "అసౌ" అను పదము సః అను పదము సమానార్థకములే యగుచో, "సః" అను పదము పునరుక్తమని యనవలసివచ్చును. వాస్తవమున నిచటఁబునరుక్తి లేదు. అందుచేత తదశ్శబ్దములు సమానార్థకములు కావని తెలియుచున్నది.

ఆక్షేపము:—అగుచో యత్తచ్ఛబ్దములుండవలసి వచ్చినపుడు, కవులు తచ్ఛబ్దమును బ్రయోగించుటకు బదులు అయమ్, ఏషః అసౌ అను పదములను (ఇదమ్, ఏతత్, అదస్ శబ్దములను) బ్రయోగించుచున్నారు—తచ్ఛబ్దమునకును, ఆశబ్దములకును పర్యాయత్వమే లేనిచో స్వస్థచిత్తులగు కవులు వాని నావిధముగ నెందుకుఁ బ్రయోగింతురు? ప్రయోగింపరు—కావున ప్రయోగప్రవాహముయొక్క ప్రామాణ్యము ననుసరించి, ఇదమ్ తదశ్శబ్దములు తచ్ఛబ్దపర్యాయములని మన మనవలయును. ఈశబ్దమున కిది యర్థ మిదియర్థము కాదనుటకు ప్రయోగప్రవాహమేగదా యాధారము! వేఱొక యాధారము కన్పడదే!

సమాధానము: ఇంతకుఁబూర్వమే తచ్ఛబ్దమును, అదశ్శబ్దాదులును, పర్యాయములుగావని యుక్తిపూర్వకముగఁ జెప్పితిమి—కాని యీ క్రిందిపద్యములలో మేము చెప్పినదానికి విరుద్ధముగఁబ్రయోగము లున్నవి.

1. "యోఽవికల్పమిదమర్థమండలం పశ్యతీశ నిఖిలం భవద్వపుః
స్వాత్మపక్షపరిపూరితే జగత్యస్య నిత్యసుఖినః కుతో భయమ్".

ఈశ=ఓ ఈశ్వరా! యః=ఎవఁడు, ఇదం = ఈ, నిఖిలం, అర్థమండలమ్=సమస్తమగు ప్రపంచమును, అవికల్పం=నిస్సంశయముగ, భవద్వపుః=

శ్రీశారదాంబాయైనమః

శివలీలావిలాసము

తృతీయాశ్వాసము.

క. శ్రీహిత మహితగుణక్రమ
సాహస నవవిక్రమార్క సన్నాహసము
త్సాహ విజయావహాహవ
దోహల యల్లాడవిభుని దొడ్డమహీంద్రా!

వ. అక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లనియె.

ఆ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టి లీల
యదియు దారువన విహరణాహ్వయమ్మున
నలరు రసికజనము లభినుతింప.

వ. అత్రిభృగువశిష్ఠ పులస్త్యపులహక్రతు విశ్వామిత్ర జాబాలి ప్ర
ఖులగు మహామునులు, దారువనంబున నెలఁతల నడిఁగూడఁ
చిత్తంబులు మాంద్యతి నవిద్యాయత్తంబులుగా మహాదేవప్ర
జ్ఞానదూరులుం గేవలకర్మాచరణధీరులు నగుచు నిట్లని
ర్కించిరి.

సీ. కడుభ్రాంతి సేయుఁబగలు దిరిగినచానఁ
దిరుగుచునున్నాఁడు దివసవిభుఁడు
కుంభకారకుని లాగున నహర్నిశ సృష్టి
జడతఁ జేర్పడుచుండు జలజభవుఁడు

వివిధావతార దుర్విషయాబ్ధిలోపల
మునుఁగుచునున్నాఁడు వనజవిభుఁడు
నూనసత్క్రియఁ గృపాహీనత సంసార
పరతఁ బొల్పడ్డాఁడు ఫాలదృశుఁడు
తలఁపఁగా నిట్టిమహిమ నుదారు లెట్టి
గతిఁ జరించుచునున్నారు కర్మవలన
నవిన నింక నెవ్వరు కర్మహతులు గాక
యును విముక్తతఁ జెన్నారుచుండువారు. ౪

క. కర్మమునన జనియించుం
గర్మమునన పెరిగి మించుఁ గలజగ మెల్లం
గర్మమునన వినశించుం
గర్మముమహిమంబు దెలియఁగా వశమగునే? ౫

వ. అని విచారించి, యితరస్మరణంబు చాలించి, నిరంతర కర్మ తంత్ర పరతంత్ర హృదయంబుల మహేశ సముద్దేశహీనంబులుగా యజ్ఞాద్యనుష్ఠానంబులు నడుపుచుండి; రట్టియెడ బహుళంబులగు ధూమంబులు చటులసన్నాహంబుతో నంతః కటాహంబు గవియంబడినం దత్పరిభవక్లిన్నవీక్షణయగుచు దాక్షాయణి మహేశ్వరు...ప్రదీప్తతీవ్రాయాతతిమిరసంతానంబు తెరఁగుపఱచి, మంథానభూధర మథనసముద్భూతగరళ ప్రకారంబు క్రమము గెలిచి, ...నమత్త్రాల జీమూతజాలంబు చెలువు గెలిచి, యన్యగుణసూర్తి హారణవర్ధిత తమోగుణసముద్రేకంబు కొమరు గెలిచి. భువనము...గప్పినట్టి కసీసపుగండయ నంగ, నీల నీలప్రభాలీల నిగుడి కవిసె; నచటి ధూమంబు వివరింపు మది మహేశా!

క. అని గౌరి యడిగినంతనె
విని (శర్వుఁడు) మందహాస విశద ప్రభలం
దన శిరసు బాలచంద్రుఁడు
ఘనరుచి సాంద్రుఁడుగఁ బలికెఁ గ్రమ మేర్పడఁగన్. ౬

క. దారువన మనను బరగిన
చారువనోత్తమము... ...
సారసముఖి నాకది యిం
పారు హిమాచలము నుత్తరావనిసీమన్.

వ. విను మా పుణ్యారణ్యాంతరంబునం గేవల కర్మతంత్రరతులును
జ్ఞాన ... మూరుతాహారులును నిరుపమానుష్ఠానకృశశరీరులును
పెక్కండ్రు తపస్వులు దారుణతపంబు సేయుచున్నారు. ధర్మా
తపఃఖేదంబు లిట్టు లవారణభువన పూరణంబు గావించె; నీదృశం
లయ్యును దత్తపంబులు మదుద్దేశ సహితంబులు గామింజేసి (ని
కంబు లని) యానతిచ్చిన విని, యంబిక దేవా! తదజ్ఞానభావం బ
చూతు నవధరింపవలయు నని విన్నవించుటయు, నీశ్వరుండు నాక
జాడ మంచి...విటు నటనంబున దారువనంబున కరిగి, యచ
నున్న నంయముల మోసపుత్తె మనుచుం బలికి, తదుచితాకారంబు
దలంచి యుండెంద.

సీ. ఫాలభాగము వింతబాగున మేనవ
కీర్తికృతచందన శ్రీ వహించె
మణిబంధమున నున్న ఫణి రాజకేల దం
తపుమించు గడియంబు తళుకు హెచ్చె
ఘన జటాభార......
...రముగ వైచిన శిఖ కోమరు బూనె
పసిపాపనెల రొయినపరిచందమున నొప్పె
గేతకిపత్రంబు క్రియ వహించె
ముకుటగతగంగ యొక వింతమురుపు దోప
...సొబగు నొంద
మఱియు నున్నవి యాయాయి తెరగు గాగ
కపట విటవేష మిట్లు శంకరున కొప్పె.

క. కందర్పలక్షకతి సమ
సుందరరూపంబు గలిగి చూపుల కతులా
నందకరుఁ డయినవల్లవు
నందంబునఁ గొమరు మిగిలె నభవుం డంతన్. ౧౧

సీ. మెఱుఁగెక్కి తగమించి మెఱయుచు వెండిచి
ప్పలఁ బకపక నవ్వు పదనఖములు
కలదు లేదను మాట గలుగు సన్నపు నడుము
సం గ్రొత్త నలువారు మూడదరులు
రంభాప్రసవ కేసరముల రేకుల క్రియఁ
గడునొగలగుచున్న కరరుహములు
మిగుల వట్టువలునై బిగిసి జక్కవ సొబ
గున (వింతఁ) దనరు వక్షోరుహములు
గలికిపలుకులు బిత్తరి కన్నుఁగవయుఁ
దలరుఁగురులును గర మద్భుతములుగాఁగ
సకలజనమోహనాకారసరణి నిట్లు
సరసిజాక్షుఁ డొప్పెఁగ వారతరుణి యయ్యె. ౧౨

క. రతినాయకు గర్వము
న్నతి సరస విలాసహావ లీలాభావ
స్థితి మెఱయ నిట్టితను సం
గతి దాల్చెనొ యనఁగఁ గపటకామిని యొప్పెన్. ౧౩

వ. ఇట్లు హరుండును రమావరుండును ననురూపంబుగా విలాస విలాసినీ రూపంబు లలకరించి, వసంతుని బిలిచి, నీవు దారువనంబున కరిగి భవన్మహిమంబు ప్రకటింపుమని పనిచిన, తదాగమనవార్త ముందటం జెప్పం జనినదో యన మలయపవనం బచట నంతటంగలయం జరింపఁ, దదనంతరంబ పురాణచ్ఛదచ్ఛలనంబునఁ బాత్రి

దొలంగ ముకులకులమిషంబునం బులకజాలంబులు మొలకేర
గిసలయవ్యాజంబున భావగతానురాగంబు ప్రకటింప, పుష్ప
వంబున మందహాసంబు తులకింప, వన్యప్రకృతి విరహిణులకు వి
సమాగమోత్సవంబు నాపాదించుచుండె; నాసమయంబున. ౧

క. చల విటవిటీ విలాసము
లలవడ ధరియించి మించి హరపంకజనా
భులు చనిరి తద్వనమునకుఁ
జెలువుగ దిగ్వాసు లగుచుఁ జిత్రాకృతులై. ౧

సీ. కలకలధ్వనులు మువ్వలు గిల్కరింపంగఁ
బరిచించు నొకచోటఁ జిరియకోల
గానము ల్చెవులకు నానందములు గుల్క
నటించు నొకచోట నలఁతిపాట
వింత మించుల దంతకాంతులు చిగురొత్త
నలయించు నొకచోటఁ గలికి నవ్వ
కెలవుల నును మెఱుంగులు కేళ్లు దులకింపఁ
బరగించు నొకచోట ముఱియుఁజూపు
చారరీతులు వొదల సద్దారువనన
ముజ్జ్వలాశ్రమ విశ్రాంతముని కదంబ
కుల నతీసమాకర్షణ కుశలుఁ డగుచు
విపులమోహనసంపదఁ గపటవిటుఁడు. ౧

మ. అపురూపంబును లెన్నలాగు నగు నొయ్యారంబున స్మితమున
చ్చపు రూపంబునఁ గ్రాలు నొక్కఁడిదె యిచ్ఛాన్వృత్తిమై వచ్చినా
డివుఁ డిచ్చోటికి వానిఁ గొల్కొయలర స్వీక్షించ మంచు న్మనసిం
దరిపురంధ్రుల్ హృదయంబులం దలఁచి రంతన్ శర్వమాయా
గతిన్. ౧

క. కలలందునైనఁ బర పురు
షులఁ దలఁపం జూడ నాత్మఁ జొప్పడని మునీం
ద్రుల కాంతలు వచ్చిరి యు
జ్జ్వల నతినిం జూడ ననుచు సంభ్రమ సరణిన్. ౧౮

సీ. పాటించు కొఱకుఁగక ప్రకటారు నడుపులు
హంస యానంబుల నడటనొంప
మెఱయించు కొఱకుఁగక మెఱపారుఁ జన్నులు
కనక కుంభంబుల గబ్బణంప
పసరించు కొఱకుఁగక మొనలారు చూపులు
మరుని పూములుకులమద మణంప
సవరించు కొఱకుఁగక చదురారు నలకలు
తుమ్మెద దాయుల త్రుళ్లడంప

నెఱిఁ గట్టిన పుట్టలనెఱతనంబు
కొంతనడు సన్న తుఱుముల వింతసబువు
తమకు నలవాటుపడి యుండఁ దగిలి వచ్చి
కనిరి తద్విటు దాపసవనితలపుడు. ౧౯

మ. ఒక విప్రాంగన యాత్మ భర్తకడకుం హోమార్థ మంగార కుం
డిక యర్థింగొని యేఁగి యేఁగి యది యందింపంగ హస్తంబు లా
డక యా చందముతోడ సంభ్రమవు వేడ్కన్ వీథికి న్వచ్చి పా
యక వీక్షింపఁగఁ జొచ్చు దివ్యనరమ్యాకారు నాజారునిన్. ౨౦

మ. జలజాతానన వేత్రయొక్కతె సమిత్సంభార సంవాహనా
న్విలీలాత్ముండగు భర్త చేరువన రాఁగా వాని విశ్రాంతి సం
కలనం గాంతికిఁ బాపఁజూడ కవిశంక న్వచ్చి చూచె న్విని
శ్చలత న్నిల్చి సలీల మాన పదభాస్వత్పల్లవుల్ పల్లవుల్. ౨౧

మ. ధరణీ దేవవధూటి యొంటఁ బోఁక తె యంతంబూని వంచింపఁ కే
సరణి స్వైరగ రాఁమేఁ గేల నొక సౌజంబుఁ దుంబి గీలించి స
త్వర యానంబున నూరి చెంగటి నదీ వాఃపూరముం దెత్తునం
చరుదారం జనుదెంచి కాంచె విటవేషాలంకృతుఁ శంకరుఁ. ౨

వ. ఇవ్విధంబున మఱియు ననేక కాంతాజనంబు లనేక విధంబు
నేతెంచి యన్యకార్య విముఖంబులగు హృదయంబులతోడం గ్రీ
రూపధరు నీశ్వరుంగాంచి, ఘృతకుండంబునకుం గవిసిన చీమలంబో
దత్పరతంత్రి లగుచుండి రంతకుమున్న తదనంతరంబ.

సీ. నలుపార నల్లన నడచులోతొడల సి
గ్గఱి తఘుక్క లోనవరి వలువు లిడఁగ
నలలితంబుగఁ గేలు మెలపఁ గడియము ద
త్తఱి మించు నడుదేసఁ బురలి ననఁగ
వెడ నెపంబున మాట నుడువు దంతములఁ దొ
ల్కరి కాంతు లొక లెస్స మురువు చూప
శుభగరీతులఁ గెళ్ళు చూచు నేత్రములఁ గ్రి
మ్మరి దీప్తు లటు నిటు కెరలి దాట
మఱియు బహువిధావయవసంపదలు తేట
పఱచు నానావిలాసము ల్దురఁగలింప
దారువన సంయమీంద్ర కుమారు లెల్ల
మరులు గొనునట్లుగాఁగ నమ్మాయ లేమ. ౨

క. అత్తఱిఁ బ్రాయపుఁ దపసులు
చిత్తంబులఁగోర్కెలెల్ల జిగురుకొనఁగను
దృప్తి తత నేతేఁ ద్రోణగిరి
తత్తన్మార్గములఁ గపటశరుఁ జూడఁగ. ౨

సీ. వల్కలంబులఁ జాలవలనుగాఁ గూర్చిన
  దోవతు లందంద తుళ్ళగింప
వెలిపట్టునూలుసం బొలుపుగాఁ జేసిన
  జన్నిదంబులఁ గేళ్ళు చౌకళింప
నుభయహస్తంబుల నోరవుగాఁ బూనిన
  దర్భగుచ్ఛములు వింతగ నటింప
మృదుసరి న్మృత్తిక మెఱుఁగుగా హత్తిన
  పట్టవర్ధనములు ప్రజ్వలింప
పల్లజడలఁ బదిలపడ ముడిచిన కప
ర్దములు వదలి జారఁదట మటింప
నరుగుదెంచి కాంచి రయ్యాళికాంగనఁ
దరుణమునికుమారవరులు దగిలి. ౨౬

మ. ఒక విప్రప్రవరుండు శిష్యజనముల్ వెన్వెంట వేదంబు పా
యక సంధిస్వరవర్ణయత్నకరణవ్యక్త ప్రకారంబునన్
ప్రకటిల్లం గ్రమసంఖ్యఁ జెప్పుచు సవేగప్రౌఢినా వీథి చా
యకు వేడ్కం జనుదెంచి కాంచె నృపకాంతాకారు నారాయణుణ్.

మ. ఘననిష్ఠానిరతిం దపస్వివరుఁ డొక్కం డగ్నిహోత్రాలయం
బున నాజ్యప్లుత హోమకర్మ కలనంబుం దీర్చుచు న్స్నాన సం
బున నుత్కంఠ దలిర్ప నట్ల నృకన్పృవంబుల్ హస్తపద్మంబునన్
గను పట్టన్వడి వచ్చి కాంచెఁగుహనాకాంతా సముద్భ్రాంతతన్ ౨౮

మ. యమినాథుం డొకరుండు వాహినికిఁ దోయస్నానదీక్షాసనం
భ్రమయాత్రం జని యావిధంబు సగమారం జల్పియుం జల్పమిం
గ్రమమేదంగ బహిఃపటాదికము చేరం దాల్చి గీలొక్కని చి
త్తముగ న్వేగమె యేగుదెంచి కనియెం దద్వారకాంతామణిన్. ౨౯

వ. మఱియుఁ బెక్కండ్రు మునీంద్రులు పెక్కుదెఱంగులం బరిత్యక్తా
కార్యసమాచరణంబులగు సంతఃకరణముల వచ్చి, మచ్చికమెఱయ
మధురమధురసధారకు మూఁగియున్న యీఁగలంబోలెఁ దన్మయ
వస్థ నుండి; రివ్విధంబున,

క. దారువనస్థలమునఁ గల
నారులుఁ బురుషులును గపట నాటకలీలా
ధారులగు చంద్రధర దను
జారుల వెనువెంటఁ దగిలి రందఱుఁ గాంక్షన్.

మ. మదనుం డత్తఱి వీరి వారి గెలిచె న్మాయాంగనా పల్లవా
భ్యుదయంబుల్ పొలుపారు దీపములుగా నొండొండ చండోద్ధతి
మదగంధగ్రహణాంధభృంగపటలీ మౌర్వీలతా విస్మయా
స్పదపుష్పాతత చాపముక్త విషయాస్త్రవ్రాత పాతంబులన్. 3

ఉ. అమ్ముని పుత్రదారకుల కంతన వింతంగ నుద్భవించెఁ గం
పమ్ము నెలుంగురాలుటయు బాష్పము ముత్వలకోత్కరంబు వ
ర్షమ్మునఁ జేష్ట దక్కుటయు మ్రాన్పడియుండుటయు న్వివర్ణభా
వమ్మున నొక్కపెట్ట రతివల్లభు పుష్పమయాస్త్ర ఘట్టనన్.

వ. ఇట్లఖిలామంబున విగతపరితోషంబు లగుచుండఁ గామవికారంబు
శరీరంబులఁ జాలఁగలిగి, లోలన్మనంబుల నా రెండు తెఱంగులవారు
ధీరతాప్రాచుర్యంబుతోఁ దనకాలవ్రతాచార శీలతాత్పర్యం
లణంగి యనర్గళప్రకారంబున యదృచ్ఛా వ్యాపారంబుల
గణంగి, రాసమయంబున.

క. తనతోడి రతికిఁ గూడిన
మునిపతులం జూచి హరుఁడు ముఖవనజాతం
బున విగతాదరభావము
దనరఁగ నిట్లనియె వారితలఁపులు చూడన్.

ఉ. ఉన్నతవిప్రవంశమున నుద్భవమంది తపఃప్రభావసం
పన్నులఁ బుణ్యసంయముల భర్తలఁగా వరియించి సంతతా
చ్ఛిన్నపతివ్రతాత్వగుణ శీలములం గడముట్టియున్న మీ
రన్నన జారభోగముల నాత్మకుఁ దేఁదగునే సతీమణుల్. ౩౭

క. జారసమాగమ మెన్నఁడుఁ
గోరంగాఁ దగదు సతులకుఁ గతసుకృత
స్ఫారఫల మణఁచు నొక మతి
వారక యది యొదవినను ధ్రువంబు దలంపన్. ౩౮

సీ. భర్త యెఱింగినఁ బ్రాణగండంబును
బాంధవు లెఱిఁగిన బయలుపడును
నవసిఁకుఁ డెఱిఁగిన వస్త్రాపహారణంబు
పగవా రెఱింగిన నగవుఁబాటు
నేరా లెఱింగినఁ జాలఁ జులుకతనం
బనుయాను లెఱిఁగిన మానహాని
? మన్మయూ లెఱిఁగిన మహితాపరాధంబు
నవతు లెఱింగినఁ జనవుపోక
యెవ్వ రెఱుఁగకున్న నవ్వలఁ దప్పదు
చండతరకృతాంత దండబాధ
అట్లుగాన వలవ దెట్లును పరనాథ
సంగమంబు జరుప సంగనలకు. ౩౯

. తలఁపగ సరసిమిషములో
పలనఁ దగుం బుంశ్చలీత్వభవసుఖము లతాం
గులకుం దత్పాప ఫలమ్ములు
దొలఁగవు కల్పంబుదాఁక దుస్తర నరణీన్. ౩౭

వ. ఇది యంతయు విచారించి చిత్తంబులు మదన మదాయత్తం
గాకుండ వారించి, మీ మీ యిండ్లకుఁ గ్రమ్మఱి పోం దన
నపుడ కామతాపంబు లంగనా రూపంబులు గనినపగిది నం
ముని సుందరులుం దాలిమిఁ దూలి, లజ్జాభారంబులు దూరంబ
గా నక్షణంబ.

ఉ. కొందఱు పాదపద్మములు కొందఱు జంఘలు కొంద ఱూరువు
కొందఱు మధ్యమస్థలులు కొందఱు చూపులు కొందఱంగుళు
కొందఱు కంధరాంతరము కొందఱు మస్తక మిట్టు లందఱుం
బెందమకంబుతోడ చికుబీకులఁ చేసిరి పట్టి యవ్విభున్.

క. అతఁడును దన్మానసములు
చతురత నిట్ల పహరించి
యుతముగఁ దత్తత్క్రిమమున
నతులితరతితంత్రకలన కాదటఁ దొణఁగెఁ.

సీ. ఒకతెఁ గేల్దగఁజూచి యుల్ల మేర్పడఁ దేల్చి
రొకతె మక్కువఁ బల్కి యుక్కడంచి
రొకతెఁ జేఁబట్టియు నొక వింతగతిఁ దేల్చి
రొకతెఁ గౌఁగిటఁజేర్చి రాదరించి
రొకతె మోవిఁ జెమల్చి రొకరఁ దియ్యము గ్రోలి
రొకతెఁ జుంబనచేసి యుపచరించి
రొకతె సెజ్జకుఁదార్చి రొదవు తేఁకువ వాపి
రొకతెఁ గూటమిఁ దేల్చి రొంగిఁగరంచి
యిట్లు పలుదెరంగుల నేర్పు లెనక మెసఁగ
నొకతె నొకతెను సుఖలీల నోలలార్చి
తనదుదక్షతాప్రౌఢి యంతయును దెలిపి
లలితభంగులఁ గపటవల్లవవిభుండు.

క. మునిరాజసతులు మఱియును
దనియని భావమున హరుఁడు తత్తద్గతులన్
మనసిజ విజయ మహోత్సవ
మున కాయతపఱిచె నిపుణముగ నట్టిమెడన్. ౪౪

చ. గరువపువేడ్కఁ బల్లవశిఖామణి యొక్కతె ధేనుకాసన
స్థిరరతిఁ గూడునప్పుడు తదీయశరీరము వక్రతా మనో
హర మగుచుం బొసంగె విషమాస్త్రుఁడు దిక్కుల గెల్వఁబూనిభా
సురముగ నెక్కువెట్టిన ప్రసూనపుఁ జాపము తోడి జోడునై. ౪౫

చ. ఉపరిరతంబు నిమ్మని తలోదరి యొక్కతె శంభు బొందుచు
న్నివుల విజృంభణం గరము వీఁగుచుఁ గొను నటింప మీఁద న
చ్చపుఁ గణకం దదున్నతకుచంబులు చెన్నువహించె గంధవా
హపరిచలన్నవీనలతికాగ్రసుపుష్పగుళుచ్ఛగుంఫనన్. ౪౬

చ. ఇతర మునీంద్రకాంతను మహేశ్వరుఁ డాదట నొప్పవేణు దా
రితకరణంబున న్సరసరీతులఁ గూడుతఱిన్ శిరస్థలిం
గతమగు తత్పదాబ్జమునఁ గన్నులపండువుచేసె నాతఁ డం
చితగతిఁ గ్రొత్తగాఁ జిగురుఁ జెందిన మోహనపుష్పమోయనన్. ౪౭

చ. ఒక మునిరాజసుందరి విటోత్తమునుల్లము పల్లవింప జృం
భక కరణంబునం గదిసి భావజతంత్రము సల్పుచుండ మీఁ
దికిఁ జనఁజాచి పట్టిన తదీయపదద్వయ మొప్పెఁ జిత్తరం
జక మదనాలయాంగణ లసత్కదలీతరు పుష్పకల్పమై. ౪౮

చ. నలువుగఁ జక్రపాద కరణంబునఁ గాముక రాజశేఖరుం
డొరలఁగ నొక్క తాపసవధూమణి పొందఁగఁ దచ్ఛరీక ము
జ్జ్వలతర విభ్రమంబునఁ బొసంగె మనోభవుఁడుండు కొల్వులో
నలవడు తాంత కాంచనమృగాదిపటీరముఁ గ్రేణి సేయుచున్. ౪౯

క. ఈ విధమున మఱియును నా
నావిధ రతిబంధగుంభనమ్ముల నమ్మా
యావిటుఁడు మునీశ్వర కాం
తావితతులఁ దనిపెఁ గామదర్పం బెసఁగన్. ౫౦

సీ. ఆశ్లేషపుల కాంకురంబులు నూత్నహా
భావకుట్మల కదంబములు నెనయ
నఖపదా కలిత స్తన ద్వయంబులు రత్న
ఫలకాస్త కనకకుంభములఁ జెనయ
నభిరామ దంతక్షతా ధరంబులు శుక
పరిదష్ట పక్వబింబములు దొరయ
నవచుంబ నార్ద్రగండస్థలంబులు జతు
రవలిప్త దంతపత్త్రములు నెనయ
నలఁతి చెమటను వడసిన లలితదేహ
లతలు మకరంద పరిషిక్త లతలఁ దెగడ
దారువన మహామునినాథతరుణు లపుడు
వరలి రసమాస్త్రి భాగ్యదేవత లనంగ. ౫

వ. అంతకు మున్న యచ్చటఁ గపట కాంతా భావగత భావజ వికా
లగుచు నిలుపో పమింబైఁబడిన మునికుమారులం గదిసి మద
పూఁదూపులకుం బ్రాపులగు కటాక్షవీక్షణంబులం గొదఅ
విషమశరు పట్టాసంబులకు ననుప్రాసంబులగు కటాక్ష వీక్షణం
లం గొందఅను, మకరధ్వజుని యాగ్రహంబులకుఁ బరిగ్రహంబుల
లాలితాలింగనంబులకుం గొందఅను, రతీశ్వరుని విహారంబుల
నొయ్యారంబులగు సరసతాలంబచుంబనంబులకుఁ గొందఅనుగ
క్రమంబుగ నందఅను వివిధ విలాస విభ్రమంబుల నలరించుచ
దన మధురనిధువన చాతుర్యంబును గళాప్రాచుర్యంబును నెఱిఁగిం
పరవశులంజేసె; నివ్విధంబున ౫

క. అక్కపట పురుష తరుణులు
తక్కక మునినాథసతులఁ దాపసమతులఁ
మిక్కిలియుం దమవలలం
జిక్కించిరి రొక్కమాఱు చిత్తం బలరన్. ౫

చ. కులములు గూల్చి, శీలములుగూడను గాల్చి, వ్రతంబుఁ జించి, ల
జ్జలు నణఁగించి, ధర్మములు చేరను రోసి, తపంబునిష్ఠలన్
వెలువడఁ ద్రోపి తాలుములు లేపి, తదేకనివక్త మానసం
బులఁ జిరియింపఁ జొచ్చి రతి మూఢత నింతులు తాపసేంద్రులన్. ౧౪

క. ఇది ముంగిలి యిది యంగడి
యిది మరుఁ గిది బయలు నాక యిచ్ఛాగతులన్
మదిఁ బుట్టిన యెడలన ని
మ్మది రతి సల్పుదురు వారు మదనాతురతన్. ౧౫

ఉ. అత్తలు మామలు న్సతులు నయ్యలు నమ్మలు మున్నుగాఁ గదుం
దత్తర మందుచుం బథము తప్పుట కోర్వక బంధువుల్ద ము
న్మైత్తన బుద్ధిచెప్పి తగనిల్పిన నేమియు నుండనొల్ల రు
ద్వృత్తత నాపురంధ్రులును విప్రులు నీశ్వరుమాయ ద్రిప్పఁగా. ౧౬

వ. ఇట్లామ గవిసి తలచీర యెఱుంగక మానంబులు దీనంబులుగా వివే
కంబులు వెడలి యంగీకృతభంగి రతిలోకంబులగుచు మెలంగు నిజ
పుత్రకళత్ర సముదయంబుల మదనవికారంబులు మాన్పరాక
దుర్వారంబులగుటయు నోసి గాసిలిపడి దారువనాశ్రయులగు వృద్ధ
సంయము లందఱు నొక్కయెడం గూడఁబడి, యిట్లనివితర్కించిరి. ౧౭

క. ఇమ్మాత్రయ వల్లవుండును
నిమ్మాయయా వల్లవియును నెటనుండిరొ వా
రిమ్ముల నియ్యాశ్రమ వా
సమ్మునకున్వచ్చి రతివిడంబన సరణిన్. ౧౮

గీ. అకట! వీరిద్దరును మన యన్వయములు
దపములును యజ్ఞములు జపతంత్రములును
ఉరక యేచూరఁబుచ్చుచునున్న వారు
వలయు మనకిప్పుడిది మాన్పవలను వెలయు. ౧౯

చ. అనితలపోసి రట్టీమెడ నాతతబుద్ధుల నొప్పు వృద్ధు లి
ట్లని రోశకొండ ఱీక్షణము యందఱముందగ వేల్మివెట్టి యం
దొనరఁగ నుగ్రభూతముల నుద్భవమందఁగఁ జేసి వానిఁ బె
ల్చిన వధియింతమేల బహుచర్చల నూరక పోద్దుపుచ్చఁగాఁ.

వ. అనిన విని యమ్మునులు బహుధూమంబులు నిగుడ నాభిచారహో
మంబు దలపెట్టి వేలువఁ దొణంగి రాసమయంబున.

చ. అదరులు వాఱుచు స్దశదిశావళి నిండఁగ మండుచున్న యా
న్పదరథనంబు చూపునుఁ బ్రచండతరాశని వోలె విస్మయం
బొదవఁగ నుజ్జ్వలత్పరశు వొక్కటి వేలిమి నుద్భవించె ను
న్మదమునఁ దాపసు ల్పనుప మాయలపల్లవుఁ దాఁకె ఘోరనన్.

ఉ. ఉక్కునఁ జేసినట్టివగు నుగ్రఖురంబుల వజ్రతీవ్రత
న్నిక్కెనుచున్న శృంగములు నెట్టన చూపఱ పిచ్చలింపఁగా
నొక్కకురంగరాజము సముద్ధతి నంద జనించి ప్రౌఢి సాం
పెక్కఁగఁ దాపసాజ్ఞఁ జనియె న్నృపుమీఁదికిఁ దాను నత్తఱిన్

క. హరుఁడును నీక్రియ వచ్చిన
పరశుకురంగముల రెంటిఁ బట్టి ప్రభావం
బరుదారఁగఁ గ్రీడార్థము
కరపద్మములందుఁ దాల్చెఁ గౌతుక మెసఁగన్.

వ. ఇట్లవి రెండును వమ్మునం గలియుటయు మానసంబుల రోషంబు
తులకింప నమ్మహామునులు మఱియుం బ్రకాశఘోరంబులగు వ
త్రజాలంబుల వేల్చుచుండఁగా.

సీ. వజ్రధారలతోడి వాసి కారంభించు
ముఖవక్త్ర నవతిగ్మ నఖచయంబు
శమనపాశముతోడి సాటికుత్సాహించు
లోలతరాభీల వాలకంబు

గిరిగహ్వరముతోడి గరిమను జృంభించు
నాతతవిస్తృతాననంబు
దారుణోత్కరతటి ద్దగ్రిమ నాకల్పించు
కపిలప్రభాయతేక్షణయుగంబు
గలిగి విస్మయావహచిత్ర కలిత
చండదేహంబు తా పెద్దకొండవోలె
హోమకుండాంతరంబున నుద్భవించె
నలఘు బలభాసురుండు వ్యాఘ్రాసురుండు ౬౬

ఉ. అప్పులిరక్కసుండు తను నామునినాథులు పంపఁగన్నల
న్నిప్పులు రాలుచుండ నతినిష్ఠుర గర్జన లంబరస్థలిం
జప్పుడు పిక్కటిల్ల నురునత్త్వసముజ్జ్వలయాన మొప్పఁగా
నప్పుడె పోఁగె నప్పరశుహస్తుని రుద్రునిఁ బోర మార్కొనన్. ౬౭

గీ. ఇటులఁ జని డాసి మేదినిఁ జటులకలన
రెండుపదములు వట్టి యారెంటినెత్తి
తరళ జిహ్వాకరాళ వక్త్రంబు దెఱచి
యుఱుకనుంకించె శంకింప కుగ్రుమీఁద. ౬౮

చ. అతఁడును వానియంఘ్రియుగ మంటఁగ నొక్కటఁ బట్టి వంచి యు
ద్ధతపద మంఘ్రికంబులను దారుణబాహునిపీడనంబులన్
ధృతి యగలించినన్ ధరణిఁ దొల్లియు నంతన లేచి విక్రమా
న్వితుఁ బులి వేసి తాఁకె రణనిష్ఠురుఁ బల్లవరాజశేఖరున్. ౬౯

వ. ఆసమయంబున.